కరీంనగర్ వార్త

శుక్రవారం 27, జనవరి 2023 16 పేజీలు

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహజన్



**సిరిసిల్లక్రైమ్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీగా అఖిల్ మహజన్ గురువారం సాయంత్రం ప్రస్తుత ఎస్పీ రాహుల్ హెగ్డే నుండి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్పీగా పనిచేసిన రాహుల్ హెగ్డే హైదరాబాద్ ట్రాఫిక్-1 డిసిపిగా బదిలీ కాగా ఆయన స్థానంలో 2017 బ్యాచ్‌కు చెందిన అఖిల్ మహజన్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన మహజన్‌కు అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# మువ్వన్నెల రెపరెపలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఉత్తమ అధికారులకు అవార్డులు అందజేత

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టర్‌లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్లు మాట్లాడుతూ.. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే ఆయా పార్టీల కార్యాలయాల్లో జిల్లా అధ్యక్షులు జాతీయ జండాను ఆవిష్కరించారు.



వివరాలు లోపల పేజీలో...

సిరిసిల్ల..



పెద్దపల్లి..



జగిత్యాల..







2 లో..

## పంచాయితీ రాజ్ ఏఈపై ఎంపీపీ భర్త దురుసు ప్రవర్తన

- ఎంపీపీ, ఎంపీడీవో సాక్షిగా ఏఈపై వాటర్ బాటిల్ తో దాడి

## నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో దాదాపు 40లక్షల ప్రభుత్వ ధనంతో 10సంవత్సరాల క్రితం అందమైన భవనం నిర్మించారు.

40లక్షలతో నిర్మించారు, 10 సంవత్సరాలు గడిచింది..?

వినియోగంలో లేదు, ప్రారంభానికి నోచుకోవడం లేదు

అధికారుల వైఫల్యమా, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమా..?

2వ పేజీలో...



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- కార్మిక, ధార్మిక క్షేత్రంలో ఎన్నడు చూడని అభివృద్ధి
- జిల్లాలో రైతు బంధు పథకంలో 1207 కోట్లు జమ
- ఒక లక్షా 20 వేల 811 మందికి పింఛన్లు పంపిణీ
- అపెరల్ పార్క్ ద్వారా వేలాది మంది మహిళలకు ఉపాధి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 26, ప్రభాతవార్త:** 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సిరిసిల్లలో ఘనంగా జరిగాయి. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారతీయులందరికి గొప్ప జాతీయ పండుగ అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహనీయులను, త్యాగమూర్తులను రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం మన విధి అని వారి అసమాన త్యాగాల ఫలితంగానే నేడు మనం ఈ వేడుకలను జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ కార్యక్రమాలలో ప్రథమంగా నిలుస్తూ దేశానికి తలమానికంగా నిలుస్తుందన్నారు. ధార్మిక, కార్మిక క్షేత్రమైన జిల్లాలో మంత్రి కేటీఆర్ మార్గదర్శనం, ప్రత్యేక చొరవతో గతంలో ఎన్నడు చూడని విధంగా శరవేగంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. రైతు బంధు ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు పది విడతల్లో ఒక లక్షా 28 వేల 361 మంది రైతులకు ఒక వెయ్యి 207 కోట్ల రూపాయలను ముందస్తు పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం జమ చేసిందన్నారు. జిల్లాలోని 57 క్లస్టర్ల పరిధిలో రైతు వేదికలను నిర్మించడం జరిగిందని సాగు విస్తీర్ణం పెరగడంతో నర్మాలలో 309 ఎకరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేములవాడ మండలం నాంపెల్లి గ్రామంలో దక్కన్ అగ్రి రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 35 ఎకరాలలో ధాన్యపు ఆధారిత ఇథనాల్ డిస్టిలరీ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, శ్రీపాద, ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ల ద్వారా 55 వేల 980 ఎకరాలకు మొత్తం 2 లక్షల 52 వేల 372 ఎకరాలకు సాగునీరు అందుతుందని కలెక్టర్ తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర జలాశయం కేంద్రంగా 2 వేల కోట్ల భారీ పెట్టుబడితో 10 వేల మందికి ఉపాధినిచ్చేలా మధ్యమానేరులో 367 ఎకరాల విస్తీర్ణంలో అతిపెద్ద అక్వాహబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లాలోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడం జరుగుతుందని ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూంల ఇండ్లను పైసా ఖర్చు లేకుండ కేటాయించడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బోదకాలు బాధితులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు మొత్తం 1 లక్షా 20 వేల 811 మందికి ప్రతి నెల 25 కోట్ల 90 లక్షల రూపాయలను పింఛన్‌ల కింద పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి, మాతాశిశు సంరక్షణ కేంద్రం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్, డయాలసిస్ కేంద్రంను అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఉండగా తాజాగా మెడికల్ కళాశాల మంజూరు చేసిందని త్వరలో తరగతులు ప్రారంభంకానున్నాయని కలెక్టర్ పెర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి పనులను 100 కోట్లతో ప్రభుత్వం చేపడుతుందని పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు వినోదం పంచేలా 6 కోట్ల రూపాయలతో వెంకటాపూర్ శివార్‌లో పోతిరెడ్డిపల్లె రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్‌లో అర్బన్ ఫారెస్ట్ పార్కును ఏర్పాటు చేసుకున్నామని త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రమైన సిరిసిల్లతో సమానంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన ధార్మిక క్షేత్రం వేములవాడను అధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. 2 కోట్ల 71 లక్షలతో వెజ్ మార్కెట్, 4 కోట్ల 50 లక్షల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏటా మహాశివరాత్రి జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగే శివరాత్రి జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పవర్‌లూం కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తుందన్నారు. మరమగ్గాల కార్మికులకు, ఆసాములకు నిరంతరాయంగా ఉపాధి కల్పించడానికి 2 వేల 500 కోట్ల బతుకమ్మ చీరల ఉత్పత్తి, క్రిస్మస్, రంజాన్ తదితర అనుమతులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. అపెరల్ పార్క్ పనులు సాగుతున్నాయని ఈ నిర్మాణం పూర్తయితే 8 వేల మంది మహిళలకు ఉపాది లభిస్తోందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండ జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుందన్నారు. అనంతరం ఉత్తమ సేవలను అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, తెలంగాణ పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.





# నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనం



మొదటి పేజీ తరువాయి...

నిర్మించిన బిల్డింగ్ బిల్లులు సైతం తీసుకొని వదిలివేయడంతో బిల్డింగ్ ప్రారంభానికి నోచుకోక, వినియోగంలోకి రాక చూపరులను వెక్కిరిస్తుంది. ఎందుకు ఇంత ప్రభుత్వ, ప్రజా సొమ్మును వెచ్చించి నిర్లక్ష్యంగా వదిలివేయడం వెనుక బలమైన కారణాలు ఏమై ఉండవచ్చని చిగురుమామిడి మండల ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు, విద్యావంతులు, పొలిటికల్ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేసి స్త్రీశక్తి ఉపాధి భవనము, భారత నిర్మాణ రాజీవ్ గాంధీ సేవా కేంద్రము పేరిట బోర్డు రాసి ఉంచారు. ఈ బోర్డులో ఉన్న విధంగా ఎటువంటి సేవలు గానీ, ఆఫీస్ కార్యకలాపాలు గానీ నిర్వహించడం లేదు. లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలి వేసిన వైనంపై అధికారుల వైఫల్యమా, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ బిల్డింగ్‌ను వాడకంలోకి తేవడం పై ఆలోచించాలని, పూర్తి విచారణ చేయాలని, ఎందుకు పెండింగ్‌లో ఉంచారో ప్రజలకు చెప్పాలని కోరుతున్నారు. నిర్మాణం పూర్తి అయి 10సంవత్సరాలు కావస్తుంది, కానీ వాడకంలో లేదు.

## పోలీస్ కమిషనరేట్‌లో

# గణతంత్ర వేడుకలు

### ఆవిష్కరించిన సిపి ఎ.వి రంగనాథ్

వరంగల్ క్రైం ప్రభాతవార్త : వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కార్యాలయంలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ ఎ.వి రంగనాథ్ జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం కమిషనర్ చేతుల మీదుగా అధికారులు సబ్బందా చిన్నారులకు మిఠాయిలు అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, వెంకటలక్ష్మి, అశోక్ కుమార్, అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు ఇన్స్‌పెక్టర్లు సబ్ ఇన్స్‌పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్‌కి

# మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

ఐనవోలు, జనవరి26, ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావుకి ఇటీవల శ్రీమల్లికార్జునస్వామి జాతరలో ప్రమాదవశాత్తు కుడి కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. కాగా పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ఐనవోలులోని మార్నేని నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, నాయకులు మరుపట్ల దేవదాస్, వడిచర్ల శ్రీనివాస్, మరుపట్ల నరేష్, అబ్బాస్‌అలీ, అరుణ్ కుమార్, ఉన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు హాజరైన మంత్రి

కొడకండ్ల, జనవరి26 ప్రభాతవార్త :

మండలంలోని రంగాపురం గ్రామంలో జరుగుతున్న సయ్యద్ ఖాజా నసీరుద్దీన్ బాబా రహ్మతుల్లా లై సందల్ ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ అందె యాకన్న, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, స్థానిక సర్పంచ్ వల్లూరి సైదులు, ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ ఏఈపై ఎంపీపీ భర్త దురుసు ప్రవర్తన

- ఎంపీపీ, ఎంపీడీవో సాక్షిగా ఏఈపై వాటర్ బాటిల్ తో దాడి



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్‌లో ఎంపీపీ ముద్దసాని సులోచన, ఎంపీడీవో దివ్యదర్శనరావుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు సాక్షిగా ఎంపీపీ భర్త ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి మండల పంచాయితీల శాఖ తిరుపతి పై దురుసుగా ప్రవర్తించి ఆగ్రహంతో కుర్చీలోనుంచి లేచి, వాటర్ బాటిల్‌తో దాడి చేసిన సంఘటన గురువారం మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేసినానంతరం ఎంపీపీ ఛాంబర్‌లో ఎంపీపీ ముద్దసాని సులోచన, ఎంపీడీవో దివ్యదర్శరావు, పంచాయితీరాజ్ శాఖ తిరుపతి, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఎంపీపీ భర్త ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి కూర్చున్నారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నూతన భవన భూమి పూజ కార్యక్రమంకోసం సమయం ఎందుకు కేటాయించడం లేదని? పంచాయితీ రాజ్ శాఖ ఏఈ తిరుపతితో ఎంపీపీ భర్త శ్రీనివాస్‌రెడ్డి అడుగుతుండగా ప్రోటోకాల్ ప్రకారం భూమి పూజా కార్యక్రమాన్ని చేపట్టు కుందామని ఏఈ తిరుపతి అనడంతో పలుమార్లు ఇదే మాట చెప్తావా? అంటూ భూమి పూజ కార్యక్రమానికి సమయం ఎందుకు కేటాయించడం లేదని? డ్రామలు చేస్తున్నావా? అంటూ ఆగ్రహంతో ఎంపీపీ భర్త శ్రీనివాస్‌రెడ్డి కుర్చాలోనుండి లేచి వాటర్ బాటిల్‌ను బల్లపై ఆగ్రహంతో విసరి వేయడంతో ఏఈపై నీళ్ల బాటిల్ పడి, పైన వాటర్ అన్నీ పడ్డాయి. ఆయన పక్కనే ఉన్న ఎంపీడీవో మీద కూడా మొహంపై నీళ్లు పడ్డాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ప్రజాప్రతినిధుల సాక్షిగా జరిగిన ఘటన ఒక్కసారిగా మండలంలో వైరల్ అయింది. ఏఈపై ఎంపీపీ భర్త దురుసుగా ప్రవర్తించిన అక్కడే ఉన్న ఎంపీపీ, ఎంపీడీవో పలువురు ప్రజాప్రతినిధులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చూస్తుండిపోయారు.

# క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు క్రీడా ప్రాంగణాలు

**-- 27న ప్రారంభానికి సిద్ధంగా ఇండోర్ స్టేడియం, ఓపెన్ జిమ్‌లు**

**-- మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్**

మల్యాల, ప్రభాత వార్త:

క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో యువతలో ఉన్న క్రీడా సామర్థ్యాన్ని వెలుగులోకి వస్తుందని, మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మల్యాలలో విద్యార్థులు, యువతకు, సీనియర్ సిటిజన్‌లకు మండల పరిషత్ సమీపంలో రెండు చోట్ల పట్టణాలకు దీటుగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కేంద్రాలను ఈనెల 27న చొప్పదండి ఎమ్మెల్యే



సుంకె రవిశంకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. ప్రధానంగా మండల పరిషత్ సమీపంలో క్రీడా ప్రాంగణంలో ఇండోర్ స్టేడియంలో చిన్నలకు, పెద్దలకు, సీనియర్ సిటిజన్‌లకు, క్రీడాకారులకు అందుబాటులో క్యారం, వాలీబాల్, చెస్, టెబుల్ టెన్నిస్‌లతో పాటు కబడ్డీ ఆటలు నిర్వహించుకునే విధంగా అన్ని వసతులతో అందంగా రూపొందించడం జరిగిందన్నారు. అదే విధంగా అన్ని వసతులతో అందంగా రూపొందించడం జరిగిందన్నారు. అదే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ పక్కన ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో కూడా వివిధ జిమ్ పరికరాలను నెలకొల్పినట్లు సర్పంచ్ సుదర్శన్ తెలిపారు. మల్యాలకు మూడు క్రీడా ప్రాంగణాలు మంజూరు కాగా స్థలం అందుకు అందు బాటులో లేనందున ఉన్నతా ధికారుల ఆదేశాలతో ఆనందం, ఆహ్లాదం, క్రీడలు, వ్యాయామం పొందుటకు అన్ని హంగులతో ఈ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశామని సర్పంచ్ తెలిపారు. మల్యాల పంచాయతీ ఈవో గుండేటి రవీందర్ కూడా పాల్గొన్నారు.

## తాటిపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

మల్యాల, ప్రభాత వార్త:



మండలంలోని తాటిపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సర్పంచ్ బింగి జ్యోత్స్న, ఎంపిటిసి అనిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజ్యాంగం అమలు చేసిన రోజు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభదినం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, ఉప సర్పంచ్ పొన్నం జమున, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, సుంకపాక టైటాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి.మాధవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తోట తిరుపతి, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏఓ రజితలు 74వ గణతంత్ర దినోత్సవాలను వారి వారి కార్యాలయాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ మాజీ సర్పంచ్ భామండ్ల తులసమ్మ భర్త బామండ్ల బుచ్చయ్య అనారోగ్యంతో పదిరోజుల క్రితం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని గురువారం వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ బైరగోని లావణ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్‌రావు, నాయకులు కొమ్ము రమేష్, అంబిరి నరేష్ ఉన్నారు.

## మల్యాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మల్యాల మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ వద్ద ఎంపిపి మిట్టపల్లి వేముల తహశీల్దార్ కార్యాలయం వద్ద సుజాత సర్కిల్ కార్యాలయంలో సిఐ రమణమూర్తి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. మల్యాల గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ మండల టిఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షులు జనగం శ్రీనివాస్, సోనియాగాంధీ గుడి వద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచెర్ల లక్ష్మణచారి మార్కెట్ యార్డులో చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, మల్యాల సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎంపిటిసి బెజ్జంకి చిన్న దుర్గయ్య జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ అధ్యక్షులు పోతాను రవి, కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్‌లు పాల్గొన్నారు.

**-- 60 మీటర్ల జాతీయ పథకంతో ర్యాలీ...**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్యాలలోని సాయి శ్రీనివాస విద్యాలయానికి చెందిన విద్యార్థులు 60 మీటర్ల పొడవు గల జాతీయ పతాకంతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ దయానంద పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి స్కూల్లో 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ముందుగా కేంబ్రిడ్జ్ స్కూల్ ఆవరణలో జాతీయ జెండాను కరస్పాండెంట్ దుంపేటి అంజలి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1950వ సంవత్సరంలో భారతదేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్రదినంగా జరుపుకున్నామని అన్నారు. ఎందరో మహానీయుల త్యాగఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని గుర్తుచేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పిల్లలు ఆటపాటలతో పాటు జాతీయ నాయకులు వేషధారణ పలువుర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దుంపేటి శ్రీనివాస్, ఉపాధ్యాయురాళ్లు సరిత,శైలజ, ఆర్ మౌనిక, మౌనిక, సువర్ణ, గీత, నర్మద, చందన, వరలక్ష్మి, సుధా, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎల్పీ వద్ద కూలిన గ్యాండ్రి తప్పిన ప్రమాదం

**గనిలో ఎలక్ట్రిషన్‌కి అస్తవ్యస్థ ఆసుపత్రికి తరలింపు**

రామగిరి, జనవరి26, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని అడ్రియాల లాంగ్ ప్రాజేక్టులో గురు వారం రెండు ప్రమాదాలు జరిగాయి. అదృష్టవషత్తు ఒక్కరికి కూడా ఏలాంటి ప్రమాదం జరుగలేదు. వివరాల్లోకి వేళ్ళితే అడ్రియాల లాంగ్ ప్రాజేక్టులో గురువారం ఉదయం ప్రమాదవషత్తు గని ఆవరణలోని ఏ2 డిచార్జ్ గ్యాండ్రి కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరులేకపోవడంతో ఎవరికి చిన్నగాయం కుడా కాలేదు. అదే విధంగా గురువారం మధ్యాహ్నం సమయంలో గనిలోని 89లెవల్‌లో విధ్యుత్‌కి సంబంధించిన స్టార్టర్‌కి రిమోట్ కనెక్షనన ఇస్తున్న ఎలక్ట్రిషన్‌కి రామకృష్ణ ఒక్కసారిగా కిందపడ్డాడని తెలిసింది. అయితే ఆయన ఎలక్ట్రిషన్ పనిచేస్తున్న క్రమంలో పవర్‌షాక్ తగిలిందా? లేకా అస్తవ్యస్థకు గురైయ్యారా? తెలియరాలేదు. గమనించిన ఉద్యోగులు వేంటనే ఆసుపత్రికి తరిలించి చిక్సితలు అందిస్తున్నారు. అయితే ఈప్రమాదాలపై అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు ఇంచార్జ్ జీయం కొలిపాక నాగేశ్వరరావుని వివరణ అడుగగా ప్రమాదవషత్తు గని ఆవరణలోని ఏ2 డిచార్జ్ గ్యాండ్రి కూలిందని ఎవరికి ఏలాంటి ప్రమాదం జరుగలేదని తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా గనిలో జరిగిన ప్రమాదంలో ఉద్యోగిని ఆసపత్రికి తరలించామని ఉద్యోగికి కూడా ప్రస్తుతం క్షేమంగానే ఉన్నాడని తెలిపారు. సంఘటనలకు సంబంధించి వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతిక్షణం రక్షణలు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఈసందర్భంగా కోరారు.

## వెంకట్రావుపల్లి గ్రామంలో యువకుడు అనుమానాస్పద మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కొమ్మ రాజు ఎన్/ఓ రాజేశం, 24 సం.యాదవ అనునతడు 25 రోజన సాయంత్రం 6.30 గంటల సమయంలో ఇంట్లోనుండి తన బైక్ మీద బయటికి వెళ్లి రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోయే సరికి మృతుడి తండ్రి రాజేశం, మృతుడి తమ్ముడు సతీష్‌లు వెంకట్రావుపల్లి గ్రామం నుండి కాచాపూర్ వైపు రోడ్డు వెంట వెతుకుతూ వెళ్లగా అందాదా రాత్రి 100 గంటల సమయంలో కాచాపూర్ పెట్రోల్ పంపు సమీపంలో రోడ్డు ప్రక్కన చెట్టు వద్ద మృతుని బైక్, దాని ప్రక్కన మృతుడు గాయాలతో అనుమానాస్పదంగా చనిపోయి పడి ఉన్నదాని మృతుడి తండ్రి కొమ్మ రాజేశం, 45సం. అనునతడు ఇచ్చిన ధరఖాస్తు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాము అని జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ తెలియజేశారు.

## గుడుంబా విక్రయ పదార్థాలు అమ్మిన వ్యక్తికి లక్ష రూపాయలు జరిమానా

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

గుడుంబా తాయారీకి అవసరమైన విక్రయ పదార్థాలను అమ్మిన వ్యక్తికి లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ సామ్యుల్ ఆనందరావు తెలిపారు. ఓదెల మండలం ఓదెల గ్రామానికి చెందిన వ్యాసం రమేష్ గతంలో బైండోవర్ చేయగా బైండోవర్ ఉల్లంఘనకు పాల్పడడంతో లక్ష రూపాయలు ఓదెల తైసిల్ కార్యాలయంలో ప్రభుత్వానికి జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇకపై ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.

**-ఎక్సైజ్ కానిస్టేబుల్ కు జిల్లా కలెక్టర్ చే ప్రశంస పత్రం**

సుల్తానాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె సంపత్ కు రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అందించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా తయారీకి వినియోగిస్తున్న ముడి సరుకులను అదుపులోకి తీసుకోవడంలో చురుకుగా వ్యవహరించిన సంపత్‌ను అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని అందించారు.

# ఇంటింటా ఇన్నోవేటర్‌గా ఎన్నికైనా కల్వచర్ల యువకుడు

## కొలిపాక సాయికృష్ణను అభినందించిన సర్పంచ్ పద్మ గ్రామస్తులు



*రామగిరి, జనవరి26, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమం ద్వారా గ్రామీణ ఆవిష్కరణ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఎంపిక చేసిన వారిలో రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న యువకుడు కొలిపాక సాయికృష్ణ ఎంపికయ్యాడు. ఈక్రమంలో గ్రామా సర్పంచ్ గంట పద్మ, గ్రామస్తులు యువకున్ని గురువారం అభినందించారు. వివరాల్లోకి వేళ్ళితే 74వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమం ద్వారా గ్రామీణ ఆవిష్కరణ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. ఈక్రమంలో రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన యువకుడు హైదరాబాద్‌లోని సీఎంఆర్ కళాశాలలో సీఎంఆర్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నాడు కొలిపాక సాయికృష్ణ. తన ప్రతిభను కనబర్చి పోర్టబుల్ ఫ్లూయిడ్ కూలింగ్ డివైజర్ పరికరంను తయారుచేశాడు. రాష్ట్రం ప్రభుత్వం వంద మందిలో ఒక్కరిని ఎంపిక చేసిన వారిలో కొలిపాక సాయికృష్ణ ఎంపికయ్యాడు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో గ్రామీణ ఆవిష్కరణ అవార్డును, ప్రశంస పత్రంను అందించిన సర్పంచ్ పద్మ, గ్రామా పంచాయితీ పాలక వర్గం శాలువాతో సత్కరించారు. అదే విధంగా తమ గ్రామంకు చెందిన యువకుడు ప్రతిభతో గుర్తింపు సందర్భంగా తెలంగాణ పద్మశాలి సేవాసంఘం తరుపున జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సార య్యతో పాటు గ్రామస్తులు ఎంపీటీసీ, ఉపసర్పంచ్ వేము కనుకయన్య, ప్రధానో పాధ్యాయులు గుండేటి దేవళ్ళ వనజ, ఉపాధ్యా యులు గుండేటి సత్యనారాయణ, తదితర నాయకులు మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణ రెడ్డి, బాపన్న, సుశీల, శారధ, బూర్గు శంకర్ గౌడ్, రేండ్ల అశోక్, సన్మానించి అభినందించారు.

# ఇక నుండి విమర్శలకు ప్రతి విమర్శలు ఉండవు..!

## - ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీలు ఐక్యతో ముందుకు సాగాలి
## - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

*మంథని - ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాలవారు ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీలు ఐక్యతతో ఉండాలని వారి ఐక్యతకోసం తాను నిరంతరం కృషిచేస్తానని దీనికోసం ఇక నుండి బిఆర్ఎస్ పార్టీని కాని తనను కాని బడుగు, బలహీనవర్గాల వారు విమర్శిస్తే ప్రతి విమర్శలు ఉండవని జడ్పీ చైర్మన్ పుట్ట మదు తెలిపారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రకులానికి చెందిన ఎమ్మెల్యే చిన్నకులాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వారిలో వారికి గొడవలు పెట్టిస్తూ తీవ్రంగా ఒకరినొకరు విమర్శించుకునే విధంగా చేస్తున్నాడని ఎమ్మెల్యే ఉచ్చులో పడి బడుగు, బలహీన వర్గాలవారు తిట్టుకుంటున్నారని ఇది మంచి సంప్రాదాయం కాదని ఆయన అన్నారు. మంథని నియోజకర్గంలో ఇకనుండి తనను ఇతర పార్టీలకు చెందిన బడుగు బలహీన వర్గాల వారు విమర్శించి నను వారి పట్ల తాము ఏలాంటి వ్యతిరేకత చూపకుండా ప్రతి విమర్శకూడ చేయబోమని ఇది నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు అందరు పాటిస్తారని ఆయన అన్నారు. మంథని పట్టణ ంలోని డబుల్‌బెడ్ రూం ఇండ్ల పంపిణీ విషయంలో అనర్హులను చూపెట్టాలని తాము బహిరంగంగా చెప్పానని కాని ఇంతవరకు ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబు ఒక్కరిని కూడ చూపెట్టలే దన్నారు. ఇక నుండైన బడుగు, బలబలహీన వర్గాలకు చెందిన నాయకులు ఆలోచనలు చేయాలని ఆయన అన్నారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ పట్ల బిఆర్ఎస్ కార్యకర్త అసభ్యకరంగా మాట్లాడటం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటివి జరుగకుండా బిఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలకు చెందిన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయుకులకు వ్యతిరేకంగా మాట్లాడరని ఆయన అన్నారు. కేవలం అగ్రకులానికి చెందిన ఎమ్మెలే ్య కుటుంబం గురించి నిత్యం తాము ప్రజల్లో చర్చిస్తానని ఆయన అన్నారు. ఈ సమావేవంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, టిఆర్ఎస్ నాయకులు ఎక్కటి అనంతరెడ్డి, తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు క్రికెట్ బ్యాట్లు అందజేత

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో విద్యార్థులు వారికి క్రికెట్ బ్యాట్లు కావాలని కోరగా ఇట్టి విషయాన్ని జూలపల్లి బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్,జూలపల్లి జెడ్పిటిసి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షులు బొద్దుల లక్ష్మణ్ కి తెలియజేయగా వెంటనే స్పందించి వారికి క్రికెట్ బ్యాట్లను పంపించగా వాటిని బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు అందజేశారు. బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. క్రీడల వలన శరీర ధృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అడగగానే క్రికెట్ కిట్ అందించనందుకు విద్యార్థులు,నాయకులు బొద్దుల లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి కృపాకర్ రావు,ఎక్స్ ఎంపీటీసీ ఎర్రోళ్ల రాములు,కేసీఆర్ సేవాదళం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,ఎలిగేడు మండల ప్రధాన కార్యదర్శి రాయనవేణి శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు గుజెటి సంపత్,వేల్పుల గట్టయ్య, కలవేణి ఆంజనేయులు,కనకట్ల అజయ్,జెట్టి తరుణ్,హరీష్,గాలిపెల్లి శ్రీనివాస్,మల్లయ్య, తొటపల్లి మల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల మనోభావాలు
# దెబ్బతీయవద్దు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



జగిత్యాల పురపాలక సంఘ చైర్మెన్ బోగ శ్రావణి రాజీనామా చేయడం చాలా బాధాకరమని బీసీను అవమానపరచడం దురదృష్టకరమని, దొరల అహంకారం విషం చల్లుతూ బీసీలను ఎదగనీయడం లేదని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను అణగదొక్కడం ఎదగనీయకుండా కుట్ర చేస్తున్నారని, బీసీలకు పదవులు ఉన్నా అగ్రవర్ణాల వారు అడుగు జాడల్లో నామమాత్రంగా పనిచేస్తునాన్మన్నారు. బీసీ రిజర్వేషన్‌లలో పదవీ దక్కుకున్న అగ్రవర్ణాల అహంకారంతో వారి కింద పనిచేసే విధంగా, తిరుగబడితే పదవు నుండి తప్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ, రాష్ట్ర సంయుక కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, ఇందూరి నరేష్, తిరుపతి, నవీన్, శ్రీనివాస్, అనీల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## మహనీయుల ఆలోచనలను ఆచరణలో పెట్టాలి

### ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

*మంథని - ప్రభాతవార్త*



దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన మహనీయలు అదే విధంగా భారత రాజ్యాంగాన్ని అద్బు తంగా రచించిన బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను ఆలోచనలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. 74వ ఘనతం త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మహనీయుల ఆశయాలను అమలులో ఉంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు వాటిని ఆచరణలో పెట్టడం లేదని ఆయన అన్నారు. సే ్వచ్ఛాయుతమైన జీవితం కోసం తెచ్చుకున్న స్వాతంత్ర్యంలో గత 9 సంవత్సరాల నుండి దిగ్బంధ కరమైన వాతావర్ణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని ఆయన అన్నారు. ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే నేటి గణతంత్రదినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని మహనీయుల సేవలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు ఆయన ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు, పెన్నులు, పరీక్షప్యాడ్లు అందజేశారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త*





పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీమాత ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీమాత ఆలయంలో అర్చకులు రాముశర్మ, వినయ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి జన్మదినాన అక్షరాభ్యాసం పుస్తకపూజ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు జుంబర్తి రమేష్, కాసు క్రాంతి, శ్రీనివాస్, నాగరాజు, వినోద్, మధు, లక్ష్మీపతి, హరికృష్ణ, గంగాధర్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘ కన్వీనర్‌గా నరేష్

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పద్మశాలీ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, జిల్లా యువజన కన్వీనర్‌గా అయ్యోరి రాజేష్, మండల కన్వీనర్ పిన్నంశెట్టి శంకర్ ఆదేశాల మేరకు మండల పద్మశాలీ యువజన సంఘం మండల కన్వీనర్‌గా మండలంలోని మోహన్‌రావుపేట్ గ్రామానికి చెందిన పొట్టవత్తిని నరేష్‌ను నియమిస్తూ నియమాకపత్రం అందజేశారు. ఈ కార్యమ్రంలో పద్మశాలీ సంఘ అధ్యక్షుడు అడ్డగట్ట శంకర్, ఉపాధ్యక్షులు గాజేంగి రాజశేఖర్, కోశాధికారి ద్యావన్‌పల్లి రాజేందర్, ప్రధాన కార్యదర్శి పొట్టవత్తిని వెంకటేష్, సభ్యులు దాసరి గణేష్, రాజేశం, అరుణ్‌కుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల కేంద్రాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. డివిజన్ కేంద్రలంలో పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాలు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు పలువురు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని బిఆర్‌ఎస్(టిఆర్‌ఎస్) పార్టీ కార్యాలయం ఆవరణలో, వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని



ఆలపించారు. అలాగే బిజెపి సీనియర్ నాయకుడు, స్వర్గీయ దాము ఇంటి ఆవరణలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.. మెట్‌పల్లి మున్సిప్‌కోర్టు ఆవరణలో మెజిస్ట్రేట్ వినిల్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే మార్కాజి ఇంతేజామీ కమిటి మిల్లత్ ఏ ఇస్లామియా ఆధ్వర్యంలో కమిటి అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు, బిజెపి సీనియర్ నాయకులు సాంబారి ప్రభాకర్, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, గుంటుక సదాశివం, డా.జెఎన్.వెంకట్, దొనికెల నవీన్, సుంకెట విజయ్, ఆర్మూర్ రంజిత్, లక్ష్మన్, శ్రీకాంత్, రమేష్‌యాదవ్, మద్దెల లావణ్య, గంగాధర్, గంప శ్రీను, సత్య నారయణ, న్యాయవాదులు పుప్పాల లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ షకీల్, షేక్ సాదక్ హుస్సేన్, అబ్దుల్ నయిం, తమిజ్ అఫ్రోజ్, సయ్యద్ సిరోజ్, అలీం, మసూద్, రహమాన్, ఇర్ఫాన్, ఇస్మాయిల్, షకీర్, ఆజార్,పాల్గొన్నారు

**మెట్‌పల్లి మండలంలో...**

మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలలో, మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గురువారం జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాల్లో ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాని న్ఆల పించారు.

**ఇబ్రహీంపట్నంలో...**

ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలలో, మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచా యితీ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ కార్యా లయాల ఆవరణలో అధికారులు, ప్రజాప్రతి నిధులు జాతీయ జెండాను ఎగురవేసి గురువారం జాతీయ గీతాన్ని ఆల పించారు.

**మల్లాపూర్‌లో...**

మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలలో, మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గురువారం జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాల్లో ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాని న్ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆలరించాయి. ఆయా కార్యక్రమాల్లో గ్రామస్థులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ సేవలు అభినందనీయం

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ఆత్మకూర్ గ్రామానికి చెందిన స్నేహ యూత్ సభ్యు సేవలు అభినంద నీయమని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి శుద్ధ జల ప్లాంట్‌ను గురువారం ఎంపిపి మారు సాయిరెడ్డితో కలిసి సంజయ్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన సూర గంగాధర్, తిపిరెడ్డి శేఖర్‌ల జ్ఞాపకార్థం స్నేహ యూత్ ఆధ్వర్యంలో సుమారు ఒక లక్ష రూపాయలతో వాటర్ ప్లాంట్‌ను నిర్మించడం అభినందనీయమని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ళ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఉపసర్పంచ్ నేరెళ్ళశ్రీధర్, ఎంపిటిసి తుమ్మల పుష్పరాజరెడ్డి, పిసిఎస్ చైర్మెన్ నవీన్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మెన్ దుద్దుల తిరుపతి, వైస్‌చైర్మెన్ నేరెళ్ళ రజిని శ్రీనివాస్, హెచ్ఎం వేముల అనిల్, స్నేహ యూత్ సభ్యులు తిపిరెడ్డి జీవన్‌రెడ్డి, నాగేష్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాతా వార్షికోత్సవ వేడుకలు

మల్లాపూర్- ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాతా ఆలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలను మండలాధ ్యక్షుడు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శివరామ కిషన్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ భక్తులు కుంకుమ పూజలతో పాటు లలిత సహస్రనామ పారాయణం, మంత్రపుష్ప హారతి వంటి పూజలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు డా.నరేంధర్, శివ శ్రీనివాస్‌గుప్తా, గాదె మనోహర్, శేఖర్‌గుప్తా, మైలారం నరేష్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి స్వతంత్ర సమరయోధులు లక్ష రూపాయల విరాళం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు ఎరబాటి రాజేశ్వరరావు గ్రామ పంచాయతీకి లక్ష రూపాయల నగదు విరాళంగా అందించారు. మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం జరుగుతుంది. గ్రామపంచాయతీ అభివృద్ధి గాను కాల్వశ్రీరాంపూర్ కు చెందిన స్వతంత్ర సమరయోధులు ఎరబాటి రాజేశ్వరరావు గురువారం జీపీ కార్యాలయం ఎదుట గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి మరిన్ని నిధులు విరాళంగా ఇస్తానని కూడా ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. లక్ష రూపాయల విరాళం ఇచ్చిన ఎరబాటి రాజేశ్వరరావు గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడపు శ్రీదేవితో పాటు ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్;ఉపసర్పంచ్ సుధాటి కరుణాకర్‌రావు, కార్యదర్శి సతీష్,వార్డ్ మెంబర్లు,గ్రామస్థులు ఉన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు కమలాకర్‌కి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన సీనియర్ పాత్రికేయులు సౌదల కమలాకర్‌కి, టియుడబ్లు ్యజెహెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితుడైన సౌఖత్ ఆలీకి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాసమల్ల చంద్రశేఖర్, టియుడబ్ల్యూజె ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు అలాల శంకర్, జర్నలిస్టులు నాయిని శ్రీనివాస్, స్వరూప్, అజీమ్ అజ్మత్, మనోహర్, గోపి శ్రీనివాస్, ప్రసాద్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు, జూలపల్లి మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో 74వ గణతంత్ర వేడుకలు గురు వారం ఘనంగా నిర్వ హించారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు యువజన సంఘాలు ఆటో యూనియన్లు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేసి సీట్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజమ్మ ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటకృష్ణ,ఎలిగేడు,ధూళికట్ట,జూలపల్లి సింగిల్ విండో చైర్మన్‌లు గోపు విజయభాస్కర్‌రెడ్డి,వేణుగోపాలరావు,కొజ్జాల వెంకటయ్యను జెండా

## యువత రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలి

**-బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



యువత రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే తనయుడు, బిఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాఘవపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న సోమ మనోజ్ స్మారక బ్లడ్ డోనేషన్ క్యాంప్‌కు డా.కల్వకుంట్ల సంజయ్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై తానే స్వయంగా రక్తదానంం చేసి యువతకు, గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. కాగా స్వచ్ఛందంగా రక్తదానం చేసినందుకు సంజయ్ కుమార్‌ని, రాధా ్య బ్లడ్ సెంటర్ డా.రజానికర్, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు అభినందన పత్రం అందజేసి సన్మానించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురు వారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యా లయాలు, గ్రామ పంచా యతీ కార్యాల యాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కుల సంఘాలు యువజన సంఘాలు జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనుప మరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహనచారి, పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజవర్ధన్,ఏవో కార్యాలయంలో నాగార్జున సహకార సంఘంలో చదువు రామచంద్రరెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాస్,పశువైద్యశాలపై వైద్యులు సురేష్,కేడీసీసీ బ్యాంక్ కార్యాలయంపై మేనేజర్ కరుణశ్రీ,వైకెపీ కార్యాలయంలో ఏపిఎం కనుకయ్య,జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠ శాలల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనుటి సంపదయాదవ్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్లు రామచంద్రారెడ్డి,గజవెల్లి పురుషోత్తం,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,సర్పంచ్ ఆడపు శ్రీదేవి రాజు,సీఈవో కొల్లేటి శ్రీనివాస్,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్లు,ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ఘనంగా గణతంత్ర, వసంత పంచమి వేడుకలు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ సరస్వతి ద్యాన పీఠంలో 1983-84 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 250 మందికి పైగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పాఠశాల పూర్వ విద్యార్థులు జ్యోతిర్మయి, వెంకటేశ్వర రాజు దంపతుల సహ కారంతో అందించారు.ఉపాధ్యాయులందరికీ నక్త వెంకట మురళి మనోహర రాజు స్మృత్యర్థం ప్రత్యేకంగా పెన్నులను అందించారు.ఈ కార్యక్ర



మంలో అసోసియేషన్ అధ్యక్షులు జి.భూమేశ్వర్, ప్రధాన కార్యదర్శి బి.రవి నందన్‌రావు, జి.నర్సయ్య, కార్యవర్గ సభ్యులు కె.గంగాచారి, కె.సూజాత, ఎన్.జయ, స్వరూప, ఎం.లక్ష్మణా చారి, సిహెచ్ దేవయ్య, డి. నర్సయ్య, ఎ.శ్రీనివాస్,పాఠశాల ప్రదానో పా ధ్యాయులు ఎన్.మల్లేషం, ఉపాధ్యా యులు ఎన్.శ్రీనివాస్ రాజు, శ్రీపతి రాజు, తది తరులు పాల్గొన్నారు. అంతకు ముందు బాల్య మిత్రురాలు దంపతులను గ్రామ సర్పంచ్ ఏలేటి మమంత నర్సింహారెడ్డి, 1975-76, 1983-84 పూర్వ విద్యార్థుల మిత్రబృందం సహకా రంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు అందరిని అలరింపజేశాయి.

## తెలంగాణ రాష్ట్ర వంజరీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల వంజరి సంక్షేమ సంఘం కృష్ణానగర్ జగిత్యాలలో 26 జనవరి



రిపబ్లిక్ డే,74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సంఘం అధ్యక్షులు పోతున్క మహేష్ జెండా ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర వంజరీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వంజరి సంక్షేమ సంఘం అధ్యక్షులు పోతున్క మహేష్,ప్రధాన కార్యదర్శి లవంగ రాజేంధర్,కోశాధికారి భానుక భాస్కర్,జాయింట్ సెక్రెటరీ లవంగ రాము,ఉపాధ్యాక్షుడు లవంగ శ్రీనివాస్,పంచాయతీ కమిటీ సభ్యులు బోదుకని రాజన్న,ముల్లె లింభాద్రి,లవంగ శ్రీనివాస్,లవంగ రాజేంధర్, తుదిగేని శంకర్,డైరెక్టర్స్ ఆరె సత్యనారాయణ,ఆరే తిరుపతి, దశరథం,లవంగ గంగారాం,లవం శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు శ్రవణ్, నారాయణ, మల్లేష్,మహేష్, గంగారాం, శంకర్, రాజేంధర్,సత్యం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నవాబ్‌పేట్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేనేని రాజనర్సింగారావు హాజరై విద్యార్థులకు జాతీయ పండుగ గురించి వివరించారు.ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఇట్టి బహుమతులు నాచుపల్లి గ్రామస్తులు ఎల్ఐసి ఏజెంట్ చెన్నూరి గంగాధర్ డొనేట్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాటి లత తిరుమలేష్,ఉప సర్పంచ్ బొజ్జ నర్సయ్య,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్, లావణ్య, ఉపాధ్యా యులు మంజులత,పద్మావతి,ప్రజాప్రతినిధులు మాజీ ఎంపిటిసి విమల సురేష్, డాక్టర్ అంజయ్య,గ్రామ పంచాయతీ సెక్రెటరీ శేఖర్, కారోబార్ చారి,ఇట్టె రాజేశం,పూజారి భూమయ్య,తల్లిదండ్రులు యువజన సంఘాలు పాల్గొన్నారు.అనంతరం వసంత పంచమి సందర్భంగా అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించారు.

## సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు చొప్పదండి దురా ప్రసాద్ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వ హించారు. మహాకవి పోతన కాలనీలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి చొప్పదండి దుర్గాప్రసాద్ పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాత ంత్రం లభించి స్వేచ్ఛా వాయువుల పీలుస్తుంటే... జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చి ప్రజలందరూ సమానమేనని చాటి చెప్పి రోజు గణతంత్ర దినోత్సవమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అడకాపురం చంద్రమౌళి, ఇరువురాల కిష్టయ్య, డి.శ్రీనివాస్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్

### కబడ్డీ ఆటకు ప్రాణం పోసిన బీర్‌పూర్ యువత

### క్రీడాకారులకు జర్సీలు,దుస్తులు పంపిణీ చేయడంపై హామీ

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించగా ఈ టోర్నమెంట్‌లో మొత్తం మండలంలోని 9 టీమ్‌లు పాల్గొనగా, చివరిగా ఫైనల్‌కు తుంగూర్ గ్రామానికి చెందిన జట్టు మొదటి స్థానంలో గెలవగా, రెండవ స్థానంలో చిత్రవేణి గూడెం జట్టు గెలుపొందింది. మొదటి స్థానంలో గెలుపొందిన తుంగూర్ జట్టుకు రూ.5వేలు బీర్‌పూర్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రైజ్ మనీ ఇవ్వగా, రెండవ స్థానంలో గెలుపొందిన చిత్రవేణి గూడెం జట్టుకు రూ.2వేలు ప్రైజ్ మనీ కీ.శే॥ అరసకోట నాగేష్‌బాబు జ్ఞాపకార్థం వారి కొడుకు అరసకోట బంటి అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జెడ్పి టిసి పాత పద్మరమేష్, ఎంపిపి రమేష్,వైస్ ఎంపిపి లక్ష్మణ రావు, సర్పంచ్ శ్రీమతిజితేంధర్, ఎంపిటిసి ఆడెపు మల్లీశ్వరి తిరుపతిలు మాట్లాడుతూ కబడ్డీ ఆట ఆ రోజుల్లో కనుమరుగై



పోయిందని మండల స్థాయిలో కబడ్డీ టోర్న మెంట్‌లో ఆట ఆడిన యువత మరోసారి కబడ్డీ ఆటను గుర్తు చేశారని కొనియాడి క్రీడాకారులకు ధన్య వాదాలు తెలిపారు. ఇప్పటి తరం యువతకు క్రీడలతో పాటు వ్యాయామం కూడా ఎంతో అవసరమని నాయకులు అన్నారు.ఈ సందర్భంగా పిటి మహేంధర్ మాట్లాడుతూ



బీర్‌పూర్ మండలం నుండి ఒక జట్టును తయారు చేసి జిల్లా రాష్ట్ర స్థాయిలకు తీసుకువెళ్తావని హామీ ఇచ్చాడు.దీనికి కావాల్సిన సహాయం నాయకులు కానీ అధికారులు కానీ అందించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మిట్టపల్లి నారాయణ భార్య లక్ష్మి జ్ఞాపకార్థంగా క్రీడాకా రులకు కావలసిన దుస్తులు జర్కినీలు ఇతరత్రా వస్తువులు కొనుగోలు చేసి ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల కాంగ్రెస్ నాయకులు,వార్డు నెంబర్ ఆడెపు మల్లేషం,ముమ్మడి శ్రీను,కొల్లూరి ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**




జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో 74వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.జిల్లా ప్రజలకు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటు పడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి



స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస,శాంతి,సంఘీభావం,సార్వత్రిక సౌభ్రా తృత్యం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకింత చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపు కుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బత్తిని అరుణ,పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,జెడ్పి సీఈవో రామానుజన్ చార్యులు,టిఆర్ఈఈ రెహ్మాన్,జిల్లా పరిషత్ సిబ్బంది,పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి ప్రభుత్వ పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆర్ఎంపి వైద్యులు నరహరి హాజరవగా సర్పంచ్ రవీంధర్,ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు,ఉప సర్పంచ్ రమేష్,విద్యా కమిటీ చైర్మన్ నాగరాజ్‌లు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ మాట్లాడుతూ పాఠశాల లోని విద్యార్థులకు ప్రథమ చికిత్స నిమిత్తం పిలువగానే వచ్చి వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి వైద్యులు నరహరిని సన్మానించడం అభినందనీయమన్నారు.సర్పంచ్ రవీంధర్ మాట్లాడుతూ కుల,మత,లింగ వివక్ష లేకుండా దేశ ప్రజలందకీ ప్రాథమిక హక్కులను కల్పిస్తూ,ప్రతీ పౌరుడు దేశాభివృద్ధికి పాటుపడాలనే లక్ష్యంతో డా.బిఆర్ అంబేద్కర్ రూపొ ందించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సుదినమే గణతంత్ర దినోత్సవమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*రామగిరి, జనవరి26, ప్రభాతవార్త*

రామగిరి మండలంలోని తాహాసీల్దార్ కార్యలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యలయాల్లో ఘనంగా గతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మండల తాహసీల్దార్ కార్యలయంలో తాహాసీల్దార్ చల్లా రాంమోహన్, సింగరేణి ఆర్జీ3 జీయం కార్యయలంలో జీయం టీవిరావు, టీబీజీకెఎస్ కార్యయలంలో ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఆర్జీ3 ఎస్సిఎస్టి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు ఆకునూరి బాలంకుస్, బిజెపి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మూల్మురి శ్రీనివాస్, కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ



అధ్యక్షులు కొలిపాక సారయ్య, నాగేపల్లి గ్రామంలో సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్, కల్వచర్ల గ్రామంలో గంట పద్మ, పన్నూరులో అల్లం పద్మ, సుంద్దిళ్లలో దాసరి లక్ష్మి, బేగంపేట్‌లో బుర్ర పద్మ, ఆదివారం పేట్‌లో మైదం కుమార్, రత్నాపూర్‌లో పల్లెప్రతిమ, తదితర గ్రామాల గ్రామా పంచాయితీల్లో, ఆయా పార్టీల ఆధ్వ ర్యంలో గ్రామా శాఖ అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడు కుల్ని నిర్వహించారు. అదే విధంగా మండలం లోని జెఎన్‌టియూ ఇంజ నీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్స వ వేడుకలను పురస్కరించుకొని కళాశాల నుంచి విద్యార్థులు 2కె రన్‌ను నిర్వహించి పన్నూరు చౌరస్తా వద్ద మానవహరంను నిర్వహించారు. అనంతరం కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతంను ఆలకించారు.

# ప్రముఖ సంఘ సంస్కర్తల విగ్రహాల ఆవిష్కరణ

**- మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం గర్వంగా ఉంది**

**- జడ్పీటిసి మంజుల, ఎంపిపి పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సారంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురు వారం ఎంపీపీ పడగల మానస రాజు, జడ్పీటీసీ పూర్మాని మంజుల రామలింగారెడ్డిలు స్థానిక సర్పంచ్ కొయ్యడ రమేష్‌తో కలిసి చదువుల తల్లి సరస్వతి, ప్రముఖ సంఘ సంస్కర్తలు జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే ల నూతన విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి రోజుల్లో సమాజంలో అంటరానితనం రూపుమాపడానికి కృషిచేసి, మహిళ విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళ విద్యను ప్రోత్సహించిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం చాలా గర్వంగా ఉందన్నారు. విగ్రహ దాతలు స్థానిక సర్పంచ్ కొయ్యడ రమేష్, మురికి నాగలింగం, మిత్రసేన యూత్ సారంపల్లి అధ్యక్షుడు బొనుగాని రంజిత్‌లను ఎంపీపీ, జడ్పీ టీసీలు ప్రత్యే కంగా అభి నందించారు. ఇంకా కూడా గ్రామంలో పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని గ్రామస్తులకు సూచించారు. గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వ హించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జడ్పీటీసీ పూర్మాని మంజుల రామ లింగారెడ్డి రూ.3 వేల విలువ గల బహు మతులను అంద జేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సారంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రత్యేక అతిథులుగా వచ్చిన ఎంపీపీ, జడ్పీ టీసీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీలను పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక మహిళలచేత పూల మాలలు వేసి,



శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ గుండి పర్శ రాములు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, మాజీ ఉపసర్పంచ్ సుంచుల కుమారస్వామి, స్థానిక నాయకులు గుగ్గిళ్ళ హన మంత్, ఇమ్మనేని ప్రణయ్, వంగపల్లి శ్రీనివాస్, గాదం సురేష్, సుంకటి రమేష్, చెన్నమనేని రాజు, విద్యార్థులు, గ్రామ యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



యైటింక్లయిన్ కాలనీ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రధానంగా సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సేవా భవన్‌లో సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో జిఎం ఎ.మనోహర్ పాల్గొన్నారు. ఉత్తమ సూపర్ వైజర్, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్, టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్ర, ఇతర అధికారులున్నారు. అదేవిధంగా టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ.సత్యం, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్, సురేందర్, జాడి వెంకట్, పుట్ట చంద్రమౌళి, ముసుకుల అనిల్ రెడ్డి తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బల్మూరి వెంకట్ ఆదేశాలతో ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర 3500 కి.మి పూర్తి చేసుకొని ఈనెల 30న కాశ్మీర్‌లో ముగుస్తున్న సందర్భంగా ఏఐసిసి జనరల్ సెక్రటరీ ప్రియాంకగాంధీ భారత్‌జోడో యాత్ర ఉద్దేశాన్ని దేశంలోని గడప గడపకు చేరాలన్న సంకల్పంతో ఫిబ్రవరి 6న ప్రారంభం కానున్న 'హాత్ సే హాత్ జోడో యాత్ర' కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి, గడప గడపకు తిరిగి భారత్‌జోడో యాత్ర గురించి ప్రజలకు వివరిస్తూ కేంద్రంలో బీజేపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అన్ని విధాలుగా వారు ప్రజలను మోసం చేస్తూ ప్రజలను సంక్షేమానికి దూరం చేస్తూ ఎలా పాలన చేస్తున్నారో తెలియజేస్తూ, 137 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే దేశ సంక్షేమంగా ఎలా పరిపాలన చేసిందో వివరిస్తూ 'హాత్ సే హాత్ జోడో యాత్ర' స్టిక్కర్లను అతికిస్తూ, ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*పెగడపల్లి- ప్రభాతవార్త :*



మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా అవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు తీసారు. తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో పుల్లయ్య, సింగల్‌విండొ కార్యాలయంలో అధ్యక్షులు ఒరుగంటి రమణరావు, పోలీస్ స్టేసన్‌లో ఎస్ఐ శ్వేత, ఆయా ప్రభుత్వ కార్యలయాలలో ప్రభుత్వ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు లోక మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, బిఎస్పీ పార్టీ కార్యాలయలంలో బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ నక్క విజయ్‌కుమార్ జెండా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపివో మహేంధర్, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*పాలకుర్తి, ప్రభాతవార్త.*



పాలకుర్తి మండలంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు వాడ వాడలో అట్టహాసంగా జరిగాయి. గత రెండు రోజుల నుంచే గణతంత్ర దినోత్సవ వేడుకల విజయవంతం కోసం ఏర్పాట్లు జరిగాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో పంచాయతీ కార్యాలయాల్లో, కర్మాగారంలో, స్వచ్ఛంద సంస్థ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. యూనివర్సల్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జాతీయ నాయకుల వేషాధారణతోపాటు పలు విభాగాల్లో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఇస్మాయిల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే కేశోరాం కర్మాగారం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి ఐఎంఎస్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గుర్తింపు సంఘం అధ్యక్షుల బయ్యపు మనోహర్ రెడ్డి కొత్తగా ఏర్పాటు జరిగిన యూనియన్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంట్రాక్ట కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య కంపెనీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## తల్లి జ్ఞాపకార్థం భోజన ప్లేట్లు వితరణ


*సుల్తానాబాద్,ప్రభాతవార్త :*

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పిల్లలకి మేరుగు లక్ష్మీ, మేరుగు పద్మల జ్ఞాపకార్థంగా స్కూల్ పిల్లలకి మేరుగు సంజీవ్,శ్రీనుల చేతుల మీదుగా భోజన ప్లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ మండల ప్రసిడెంట్ ఆగండ్ల శంకర్, ఆగండ్ల గట్టయ్య, రాజు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

- లలితామాతా ఆలయంలో వసంత పంచమి వేడుకలు
- ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుస్తూ ధర్మాన్ని కాపాడాలి
- లలితామాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప

**జగిత్యాల,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకొని సన్మార్గంలో నడుతసూ సమాజంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడంతో పాటు ధర్మాన్ని కాపాడాలని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయ పౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస 108 శ్రీ చక్ర సహిత లలితా మాతా ఆలయ ప్రాంగణంలో గురువారం ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకల సందర్భంగా అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లాలోని చైతన్య ఈ టెక్నో పాఠశాల, పొలాసలోని సహస్ర లింగాల ఆలయం, జగిత్యాల, పట్టణంలోని వాసవిమాతా ఆలయం, నూకపెల్లిలోని సరస్వతి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారు. అలాగే కోరుట్ల, ధర్మపురి, మెట్‌పల్లి, కొండగట్టు, ఈ సందర్భంగా సుహాసినులు, మణిద్వీప వర్ణన పారాయణం భక్తి శ్రద్ధలతో గావించారు. మహిళలు అమ్మవారి భక్తి పాటలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా లలితామాతా ఆలయ పౌండరీ చైర్మన్ చెల్లం స్వరూప భక్తులనుద్దేశించి మాట్లాడుతూ చదువుల తల్లిని వేడుకుని ఇష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. వసంత పంచమి పండుగను లలితామాత ఆలయంలో జరుపుకోవడం, పెద్ద ఎత్తున సుహాసినులు హాజరై అమ్మవారిని కొలువడం ఆనందదాయకమన్నారు.



ఈ ఏడాది విద్యార్థులు ఉత్తమ కార్యక్రమాలతో మహిళలను మాణిద్వీపా వర్ణన పారాయణం మహిళలచే నిర్వహిస్తున్నామని దీనికి మంచి స్పందన వచ్చిందన్నారు. మార్చి నెలలో అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా చేసుకుందామని దీనికి అందరి సహకారం ఉండాలని స్వరూప కోరారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త పాంపటి రవీంధర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, జలజ, అర్చన, కళ్యాణి, అనిత, హేమ, వనజ, శ్రావణి, అరుణశ్రీ, ప్రసన్న, చెల్లం సత్తయ్య, పాంపట్టి నాగేంధర్, వేముల కేశవరెడ్డి పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ,వసంత పంచమి వేడుకలు



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో వసంత పంచమిని పురస్కరించుకొని అంబరాన్నంటే వేడుకలు జరిగాయి. జాతీయ జెండా ఎగరవేయడంతో ఈ వేడుకలు ప్రారంభమైనాయి. పిల్లలందురూ అత్యంత ఆకర్షణీయంగా నిలిచారు. పదవ తరగతి విద్యార్థి సహశ్రీ సరస్వతి శ్లోకం పాడడంతో పూజ కార్యక్రమం ప్రారభమయ్యింది. కార్యక్రమానంతరం చిన్నారులకు వారి తల్లిదండ్రుల సన్నిధిలో అమ్మవారి కరుణాకటాక్షాలతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రతి తరగతి విద్యార్థులను కూర్చోబెట్టి ప్రత్యే పూజలు నిర్వహించారు. సందీప్ ఆచార్యులు ఆధ్వర్యంలో 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులకు ఆడ్వాన్స్ 10వ తరగతి ప్రారంభించారు. 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా అమ్మ వారి కృప కటాక్షం ఆశీర్వాదం ఉండాలని శ్రీ సరస్వతి అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం శ్రీ చైతన్య టెక్నో ప్రిన్సిపల్ టి.సచిన్ 10వ తరగతి విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించి ,శ్రీచైతన్య పేరును గగనసీమలో నిలబెట్టాలని ఆశీర్వదించి, శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సచిన్, డీన్ వంశీకృష్ణ,సి బ్యాచ్ ఇంచార్జీ గంగాధర్, 10వ తరగతి ఇంచార్జీ రాజేంధర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బృందం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**గోదావరిఖని, ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా జరిగాయి. రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్, తిలక్‌నగర్ చౌరస్తాలో, తిలక్‌నగర్ డౌన్ ఆటోస్టాండ్‌లో, ఎల్‌బినగర్‌లో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో , బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, ప్రధాన చౌరస్తా ఆటో యూనియన్, టాక్సీ స్టాండ్ వద్ద రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, నాయకులున్నారు. అదేవిధంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ బి.సుమన్ రావు, మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. రామగుండం కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. లక్ష్మినగర్ రీగల్ షూమార్ట్ వద్ద కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. వీరాంజనేయ హమాలీ సంఘం కార్యాలయంలో సంఘం గౌరవ అధ్యక్షులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కార్యాలయం గోదావరిఖనిలో యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు.

**సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో...:** సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిఎం కార్యాలయం, సింగరేణి స్టేడియంలో జిఎం కల్వల నారాయణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ముందుగా ఎస్అండ్‌పిసి



సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, యూనియన్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

**ఆర్ఎఫ్‌సిఎల్‌లో...:** ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్లాంట్ సీఈవో అలోక్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మెనేజర్ ఎస్‌కె జా, ఇతర ఉన్నతాధికారులున్నారు.






## జీరో సర్వీస్ ప్రాతిపదికన ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలి

- బోగస్ అంగవైకల్యం మెడికల్ సర్టిఫికేట్లతో బదిలీ
- దరఖాస్తు చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి
- టిఎస్‌టియు జగిత్యాల జిల్లా శాఖ డిమాండ్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జీరో సర్వీస్ ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని 317 జీవో ద్వారా రాష్ట్రంలో సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులు తమ స్థానికత కోల్పోయి బాధితులుగా మిగిలిన ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా 317 జీవో బాధితులకు సత్వరం న్యాయం చేకూర్చాలని టిఎస్‌టియు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పోచంపల్లి కొమురయ్య డిమాండ్ చేశారు. గత బదిలీల కౌన్సిలింగ్ సందర్భంగా బోగస్ అంగవైకల్యం సర్టిఫికేట్లు లేని రోగాలు ఉన్నట్లు తప్పుడు మెడికల్ సర్టిఫికేట్లు సృష్టించి బదిలీలు పొందిన విషయంలో వందలాది ఫిర్యాదులు రాష్ట్ర విద్యాశాఖకు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని కేవలం జీవోలో, మార్గదర్శకాల్లో ఫిర్యాదులు అంటూ పేర్కొనడమే తప్ప రాష్ట్రంలో తప్పు చేసిన ఏ ఒక్కరిని శిక్షించిన దాఖలాలు లేవని అన్నారు. అధికారులు ఇలాంటి వారి విషయంలో కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టిఎస్‌టియు సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులు వీరే..

**ముత్తారం, ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ముత్తారం మండలానికి చెందిన పలు శాఖల అధికారులు ఉత్తమ ఉద్యోగులుగా గురువారం కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించిన తహశీల్దార్ కె.వరంధన్, వ్యవసాయశాఖ అధికారి చిందం శ్రీకాంత్, ముత్తారం హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్, బేగంపేట సెక్షన్ అధికారి నర్సయ్య, ఓడేడు పంచాయతీ కార్యదర్శి పాదం స్వప్నలు ప్రశంసా పత్రాలను అందు కున్నారు. కాగా వీరిని పలువురు అభినందించారు.





# ప్రజల ఆదరాభిమానాలు పొందేలా పోలీసులు విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

**- డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్**
**- కమీషనరేట్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజల ఆదరాభిమానాలు పొందేలా పోలీసులు విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని రామగుండం కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో పోలీసు అధికారులు, సిబ్బంది మమేకమై విధులు నిర్వహించినప్పుడే, ప్రజలకు ఎప్పుడూ గుర్తుండి పోతుందని తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి భారత దేశానికి దిశా నిర్దేశం చేశారని, రాజ్యాంగ ప్రకారం ప్రతీ ఒక్కరూ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన పోలీసులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, ట్రాఫిక్ ఎసిపి బాలరాజ్, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్లు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్లు, ఎఓ నాగమణి, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, సిపిఓ సిబ్బంది, సిఎఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ తదితరులున్నారు.



# ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న రవి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. చందుర్తి ఆర్ఐగా పనిచేస్తున్న రవి విధి నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న ఆర్ఐ రవిని చందుర్తి తహసీల్దార్ మజీద్, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# మంథనిలో ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



**మంథని - ప్రభాతవార్త:** 74వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను గురువారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం వివిధ పాఠశాలల విద్యార్థులతో ప్రభాతభేరిని పట్టణంలో నిర్వహించారు. తొలుత మంథని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ శారద జాతీయ జెండావిష్కరణ చేయగా ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో రమేశ్, తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ బండి ప్రకాశ్, లేబర్ ఆఫీస్‌లో లేబర్ ఆఫీసర్, పోలీస్‌స్టేషన్‌లో సిఐ సతీష్, సింగిల్‌విండో కార్యాలయం వద్ద సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్, బస్‌డిపో మేనేజర్ శ్రీనివాస్ జాతీయ జెండావిష్కరణ చేశారు. బిఆర్ఎస్ పార్టీ జెండా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, శ్రీరంభట్ల సంతోషిణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగ ఫలితమే వేడుకలు : జీయం టీవీరావు



**రామగిరి, జనవరి26, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జీయం కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని జీయం టీవీరావు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకల్ని నిర్వహించారు. అనంతరం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాగంణంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జీయం తన్నీరు వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అనేక వీరుల త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవ వేడుకలని అన్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, కానీ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంను 1950 జనవరి 26న అమలోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి మనమందరం గణతంత్ర దినోత్సవ వేడుకల్ని జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం ఈవేడుకల్లో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులు ఎస్ అండ్ పిసి సిబ్బంది కలిసి కవాత్తును నిర్వహించగా, అదే విధంగా ఈవేడుకల్లో వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా తిలకించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ప్రసంశ ప్రతాల అందజేశారు. ఈకార్యక్రమంలో అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఇంచార్జీ జీయం కొలిపాక నాగేశ్వరరావు, టీబీజీకెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, వివిధ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

**- శాసనసభ్యులు చెన్నమనేని రమేష్**



**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో 36 లక్షల రూపాయలతో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణం, కట్టలింగంపేట గ్రామంలో 12 లక్షలతో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో చిన్న దేవాలయాల నిర్మాణానికి కామన్ గుడ్ ఫండ్ నుండి ఆరుకోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. చందుర్తి మండలంలో రెండు ఆలయాలకు భూమిపూజ చేసుకోవడం శుభపరిణామమన్నారు. మన తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. చందుర్తి మండలం మెట్ట ప్రాంతాల్లో కెల్ల మెట్ట ప్రాంతం అని గుక్కెడు నీళ్ల కోసం గోసపడ్డామని నేడు కాళేశ్వరం జలాలతో ధాన్యం ఆరబోయడానికి స్థలం దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. చందుర్తి మండల అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రైతుల వ్యవసాయానికి నాణ్యమైన, 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 800 కోట్లతో ఎల్లంపల్లి కాలువ అభివృద్ధి చేసుకున్న తర్వాత ఫాజుల్‌నగర్‌కు గోదావరి నీళ్ల అనంతరం చందుర్తికి చేరాయని గుర్తు చేశారు. ఇప్పటి వరకు చెరువులు ఎండిపోలేదని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎండిపోయే పరిస్థితి కూడా లేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రైతుబంధు, రైతుబీమా, ఆసరా ఫించన్లు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. ఆరోగ్యం కోసం హెల్త్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేసుకుంటున్నామని గుర్తు చేశారు. చందుర్తి మండల కేంద్రంలో ఒక కోటి 60 లక్షలతో నిధులు ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. జీవన స్రవంతిలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమన్నారు. అత్యంత పేదలకు గ్రామాల్లో గృహ నిర్మాణం కోసం 1000 ఇండ్లు మంజూరు అయ్యాయని వచ్చే మాసంలో తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ అధ్యాపకునికి డాక్టరేట్



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ముత్యపు నాగన్నకు రాజనీతి శాస్త్రంలో భాగంగా ఇంపాక్ట్ ఆఫ్ ట్రిబుల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఎ స్టడీ ఆఫ్ ఉట్నూర్ ఐటిడిఎ (ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటిడిఎ పరిధిలో గిరిజన అభివృద్ధి పథకాల ప్రభావం అనే అంశం)పై చేసిన పరిశోధనకు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి డాక్టర్ పట్టాను గురువారం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా నాగన్నని గ్రామ సర్పంచ్ రామరెడ్డి పాఠశాల చైర్మెన్ గుడూరి సురేష్, ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రశంసాపత్రం అందుకున్న మంథని ఎంపిడివో

**మంథని - ప్రభాతవార్త:** 74వ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగి కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఎంపిడివోగా మంథని ఎంపిడివో రమేశ్ కలెక్టర్ సంగీత సత్యనారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మంథని మండలంలో అందించిన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ ఉత్తమ ఎంపిడివోగా ఎంపిక చేశారు. కాగా మంథని ఎంపిడివో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడివో అవార్డును అందుకోవటం పట్ల మంథని మండల ప్రజాప్రతినిధులు, మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ హర్షం వ్యక్తం చేశారు.



# సమయపాలన పాటించని మండల పరిషత్ అధికారులు

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం -అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి**

**ముత్తారం, ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమయ పాలన పాటించని మండల పరిషత్ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ అన్నారు. గురువారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తాను ఒక ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చానని, దీంతో తమను అగౌరవ వరుస్తూ ఆలస్యంగా వచ్చానని జెండాను ఆవిష్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జాతీయ జెండాను 8.30గంటలకు ఆవిష్కరించాల్సి ఉండగా 9గంటలకు ఆవిష్కరించారని ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళా ఎంపిటిసిగా తమను అవమాన పరుస్తున్నారని ఆమె ఈ సందర్భంగా వాపోయారు. కొంత మంది అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సమయానికి రాలేదంటూ జెండా ఆవిష్కరణ ఆలస్యం చేశారని, ఇది ఎంత వరకు సమంజసంఅని, ఈ విషయంపై కలెక్టర్‌కు త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు లక్కం ప్రభాకర్, కోల విజయ్ కుమార్ గౌడ్, గాదం శ్రీనివాస్, మల్యాల శంకర్ తదితరులున్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ పట్టణ కేంద్రంలో స్థానిక సిఐటియు కార్యాలయం ముందు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్ జాతీయ జెండా ఎగురవేశారు. ముందుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముక్తికాంతం అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ పూలమాలలు వేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం పరిపాలన విధానాలను రూపొందించడం కోసం గొప్ప రాజ్యాంగం రచించిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



అని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం పరిపాలన విధానాలను రూపొందించడం కోసం రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వలన ఇప్పటికీ ఈ దేశం పరిపాలన విధానం నడుస్తుందన్నారు. అలాంటి మహనీయుని ఆశయాల సాధనకోసం మనమందరం పాటుపడాలన్నారు. కానీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడవడం కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వరంగ సంస్థ లన్నింటిని ప్రైవేటుకు దారాదత్తం చేస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేసే ప్రయత్నం తీవ్రంగా చేస్తుందన్నారు. కావున యావత్ ప్రజానీకం, కార్మిక లోకం, రైతులు, విద్యార్థులు యువత అంబేద్కర్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ, రైతు సంఘం ద్వారా, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం



ముస్తాబాద్, ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడో కార్యక్రమ ఉద్దేశ్యాన్ని రాష్ట్రంలోని ప్రతీ గడపకు చేరే విధంగా హాత్ సే హాత్ జోడో యాత్రను నిర్వహించాలన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తామని ప్రత్యేకంగా రైతులకు వరంగల్ డిక్లరేషన్ గూర్చి అర్థమయ్యే విధంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు, జిల్లా కార్యదర్శి మిర్యాలకార్ శ్రీనివాస్, మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఒగరంటి తిరుపతి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సారగొండ రాంరెడ్డి, ఆరుట్ల మహేశ్, ఉచ్చిడి బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైరవీ బదిలీలు ఆపాలి

### - టిఎస్‌యుటిఎఫ్ డిమాండ్

సిరిసిల్ల, ప్రభాతవార్త :
ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం దానికి అనుగుణంగా షెడ్యూల్ విడుదల చేసింది. ఒకవైపు పారదర్శకంగా బదిలీలు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహిస్తామని చెబుతూ మరోవైపు దొడ్డిదారిన రంగారెడ్డి జిల్లాలో పైరవీ బదిలీలకు అనుమతించడాన్ని మరియు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఆరుగురు ఉపాధ్యాయులు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు పైరవీ బదిలీ అయ్యారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా ఇద్దరు బదిలీ అయ్యారని విశ్వసనీయ సమాచారం...? తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాజన్న సిరిసిల్ల




జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అని జిల్లా కమిటీ అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్ తెలిపారు. పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలో పదోన్నతులు చేపట్టడంలో ఉపాధ్యాయ సంఘాలు అన్ని సహకరించాలని చెబుతూ ఇలాంటివి చేయడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ప్రభుత్వమే పారదర్శకతకు పాతర వేసి పైరవీ బదిలీలకు తెర తీస్తే ఉపాధ్యాయులు మౌనంగా ఎలా ఉంటారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ పైరవీ బదిలీలు ఆపకపోతే పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఒకవైపు 317 జీవో వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతూ ఉంటే ప్రభుత్వం ఇలా దొడ్డిదారిన బదిలీలను అనుమతించడం చాలా బాధాకరమన్నారు. వెంటనే ఈ దొడ్డి దారిన బదిలీలను ఆపాలని ఉపాధ్యాయుల సీనియారిటీని పరిగణలోకి తీసుకొని నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని టిఎస్‌యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, ఉపాధ్యక్షులు లత, రమేష్, కోశాధికారి రవీందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లేశం, కార్యదర్శులు శివ కుమార్, స్వామి, భాస్కర్, సరిత, మల్లేశం, రవి, తిరుపతి జాదవ్, మధుసూదన్, శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



చందుర్తి, ప్రభాతవార్త :
74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చందుర్తి మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. చందుర్తి పోలీస్ స్టేషన్‌లో సిఐ కిరణ్ కుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మజీద్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో రవీందర్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, బిజెపి జెండా గద్దె వద్ద రాకేష్, టిఆర్ఎస్ పార్టీ వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, టిడిపి పార్టీ జెండా వద్ద లింగంపల్లి వెంకటి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి, సింగిల్విండో కార్యాలయంలో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సనుగుల సింగిల్విండో కార్యాలయంలో చైర్మన్ కిషన్‌రావు, సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ రవీంద్రస్వామి, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పిల్లి శ్రీనివాస్, సామల గట్టు, వెంగళ శ్రీనివాస్, బాలు, గోనెపల్లి పరశురాములు, దుబ్బాక రాజు, కలికోట చందు, పరమేశ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లచ్చాలు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అంకారపు అనిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మారెడ్డి, మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సదానందం, జిల్లెల్ల గ్రామంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధులు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల అధికారులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యాలయాల్లో ఘనంగా జరిగాయి. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో, ఎంఆర్‌వో కార్యాలయం వద్ద ఎంఆర్‌వో, సింగిల్విండో కార్యాలయాల్లో చైర్మన్లు, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ జెండా ఎగురవేశారు. కుల సంఘాల, యువజన సంఘాల, కార్మిక సంఘాల కార్యాలయాల ముందు ఆయా సంఘాల అధ్యక్షులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు మహనీయుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ముస్తాబాద్ సింగిల్విండో చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, పోతుగల్ సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గాండ్ల సుమతి, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, ఎంపీటీసీలు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రమాదేవి, ఎంఆర్‌వో మునీందర్, పలువురు ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎంపీడీవో రమాదేవి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ముస్తాబాద్ ఎంపీడీవో నీర్ల రమాదేవి మండలంలో చురుకైన పాత్ర పోషిస్తూ తన పరిధిలోని పనులన్నింటిని చకచక చక్క పెడుతూ కిందిస్థాయి అధికారులకు ఆదర్శంగా నిలుస్తారు. వారు అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ సేవలందిస్తున్న అధికారిగా ఎంపిక చేసింది. డెబ్బై నాలుగవ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి చేతుల మీదుగా ఎంపీడీవో అందుకున్నారు. తన సేవలను గుర్తించిన ప్రభుత్వానికి అధికారులకు ఎంపీడీవో రమాదేవి కృతజ్ఞతలు తెలుపగా ముస్తాబాద్ మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎంపీడీవో రమాదేవికి అభినందనలు తెలిపారు.

# టీయూడబ్ల్యూజే హెచ్ వన్ ఫోర్ త్రీ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలైన రోజు గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, కొలిపాక నరసయ్య, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, బండి శ్రీకాంత్, దొబ్బేటి ప్రవీణ్, రాజు, బండి రజనీకాంత్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంస

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ ఏరియా దవాఖానాలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి భారత 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంకిత భావంతో పనిచేస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో మెడికల్ సూపరిండెంట్ రేగులపాటి మహేష్‌రావు, డాక్టర్ అనిల్ కుమార్, స్టాఫ్ నర్సు భాగ్యలక్ష్మి, అరుణ్ సాయి, ల్యాబ్ టెక్నీషియన్ జయప్రకాష్ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ షాహిద్ ఆఫ్రిది, ఫార్మాసిస్టు తిరుపతి, ఎంఎన్‌వో నాగరాజు, సానిటేషన్ సూపర్‌వైజర్ హరీష్ ఉన్నారు.

# గౌడ కులస్థుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

**- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



గౌడ కులస్థుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామంలో గల ద్వారకా నగర్‌లో పెద్ద చెరువు సమీపంలో గౌడ కులస్తులు నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ గురువారం సందర్శించారు. ఆలయ, కమ్యూనిటీ హాల్ నిర్మాణాల కోసం డిఎంఎఫ్‌టి నిధులు రూ.5లక్షల మంజూరు చేయించినందుకు జడ్పి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. అలాగే ప్రహారీ నిర్మానం కోసం మరో 10లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ పొలుదాసరి సాయికుమార్, గౌడ సంఘం అధ్యక్షులు బొల్లపల్లి తిరుపతి గౌడ్, సంఘం నాయ కులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలం లోని పెంచికల్‌పేట గ్రామంలో గౌడ కులస్థుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేపట్టగా, జడ్పి చైర్మన్ పుట్ట మధూ హాజరై పనులను ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాకారం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ వెంకటేష్, ఎంపిటిసి సభ్యులు గొడిసెల ఉమ సంపత్, ఉప సర్పంచ్ లింగాల కుమార్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ దత్తు ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ విజయ్‌కుమార్, విద్యా వనరుల కేంద్ర ంలో ఎంఈవో పల్లెపాటి సంపత్ రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎవో ప్రమోద్ కుమార్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మ న్ ఇనగంటి భాస్కర్ రావు, పశు వైద్యాధికారి కార్యాలయంలో వైద్యాధికారి మహేందర్, సెర్ప్ కార్యాలయంలో పిఎంఎ శైలజా శాంతి, విద్యుత్ శాఖా కార్యాలయంలో ఈఈ రాజేంద్ర కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించి వేడుకల్లో నాయకులు జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనిఆవస్ యాదవ్, ఎంపిటిసి సభ్యులు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, శవ్వ శంకరయ్య, అబ్బిడి వినోద, గొడిసెల ఉమ, సర్పంచ్‌లు నీలం సరిత, బొల్లెపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, కట్కూం రవీందర్, ఆకుల ఓదెలు, కొండ వెంకటేష్, తొగరి అన్నపూర్ణ, ఇటవేన కొమురమ్మ, శీలారపు అనిత, వివిధ పార్టీల మండల శాఖ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, భూంపల్లి రాజయ్య, జంగపల్లి అజయ్ తదితరులున్నారు.

## మరిమడ్లలో పోడు భూముల పట్టాలివ్వాలి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**


కోనరావుపేట, ప్రభావార్త




మరిమడ్లలో పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు.గురువారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో పోడు భూములను సాగు చేసుకుంటున్న లబ్ధిదారులను కలిసి, వారి సీపీఐ పార్టీ తరుపున సంపూర్ణ మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాటతప్పిందన్నారు. సెంటు భూమి లేని దళితులు కొంత కాలంగా పోడుభూముల్లో వ్యవసాయం చేస్తే, ఫారెస్ట్ ఆఫీసర్‌లు చెప్పిన మాయ మాటలు నమ్మి,2016-17లో సర్వే నెంబర్ 102లో 40 ఎకరాలు సాగు చేసుకునే వారు కొండం చెరువు వద్దకు మళ్లించారని ఆరోపించారు. ఇప్పుడు ఇక్కడ సాగు చేసుకుంటే, ఫారెస్ట్ భూమిలోకి రావద్దని అడ్డుకుంటున్నారని అన్నారు. దళితుల పై అక్రమంగా ఫారెస్ట్ ఆఫీసర్లు కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న దళితులకు సీపీఐ పార్టీ పూర్తి మద్ధతు తెలపడమే కాకుండా ప్రభుత్వం పట్టాలు అందజేసే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. ఆయన వెంట మండల కార్యదర్శి మల్యాల జాన్సన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య, జిల్లా కార్యదర్శి కడారి రాములు, మంద సుదర్శన్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు జడ్పి చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మచ్చుపేట, లక్కారం, ఖాజిపల్లి, కేశనపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఇటీవల మరణించగా గురువారం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. మచ్చుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న గొర్ల లక్ష్మిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లక్కారంలో కిలిశెట్టి భూచక్క, వొద్ది శ్రీనివాస్, బయ్య చిన్న రాజమ్మ, ఖాజిపల్లిలో అబ్బు తిరుపతి రెడ్డి, కేశనపల్లిలో రామగండ్ల రాములులు ఇటీవల మరణించగా, వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌లు నూనె కుమార్, మేడగోన సతీష్, నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు తదితరులున్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో, వాడవాడల్లో 74వ ఘణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మానకొండూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, లక్ష్మారెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజ్‌కుమార్‌లు జెండా ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలతోపాటు వివిధ గ్రామాల గ్రామ పంచాయితీ కార్యాలయాలలో గ్రామసర్పంచ్‌లు, వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో మానకొండూర్, దేవంపల్లి, ఊటూర్, గట్టు దుద్దెనపల్లి గ్రామాలలో, సంఘాలలో సంఘం అధ్యక్షులు జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లెల్లో ప్రతి వాడల్లో మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా గ్రామాల విద్యార్థులు వాడవాడల్లో తిరుగుతూ భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో దేశ నాయకులు త్యాగాలను, వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, ఎంపీటీసీలు కవిత, సులోచన, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా బిజెపి నేత చంద్రుపట్ల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు వేడులకను గురువారం ఘనంగా నిర్వహించారు. కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు నుంచి మండల కేంద్రం వరకు బిజెపి కార్యకర్తలు డిజె సౌండ్స్‌తో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆదివరహ స్వామి దేవస్థానంలో సతీసమేతంగా చంద్రుపట్ల సునీల్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద బిజెపి కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, సీనియర్ నాయకులు మట్ట శంకర్, బర్ల సదానందం, వడ్లకొండ తిరుపతి, సుద్దాల క్రిష్ణమూర్తి, అలుగు వెల్లి క్రిష్ణవేణి, పడాల కనకయ్య, కొయ్యడ సతీష్, మేదరి లింగస్వామి, చిప్పకుర్తి సతీష్, మట్ట ర ఆజయ్య, పంతకాని విశ్వతేజ, బుద్ధార్థి శ్రీనివాస్, కాంపల్లి శరత్, బోగే రవి తేజ, జంగపల్లి శ్రీనివాస్, దండె రమేష్, పిల్లి చంద్రయ్య, మేకల నరేష్ తదితరులున్నారు.

## జర్నలిస్ట్‌ను పరామర్శించి జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ గిరివేన రాకేష్‌ను పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరామ ర్శించారు. ఇటీవల గోవాలో ప్రమాదవశాత్తు గాయపడిన గిరివేన రాకేష్‌ను గురువారం రామగిరి మండ లం బేగంపేట ఎక్స్ రోడ్డులోని ఆయన నివాసంలో జడ్పి చైర్మన్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని జడ్పి చైర్మన్ ఆకాం క్షించారు. ఆయన వెంట ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, రామగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేసి రవీందర్, బిఆర్ఎస్ నాయకులు కిరణ్ తదితరులున్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ వర్కర్‌గా కొండయ్య

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం గొల్లపల్లి (వట్టిమల్ల) గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కొండయ్య జిల్లా ఉత్తమ మల్టీవర్కర్ గా జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ నుంచి ప్రశాంస పత్రాన్ని అందుకున్నారు. ప్రతి గణతంత్ర వేడుకల్లో పలు విభాగాల్లో ఉత్తమంగా విధులు నిర్వహించే వారికి వేడుకల్లో ప్రశాంస పత్రాలను అందజేస్తారు. ఈ వేడుకల్లో జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీ మల్టీవర్కర్‌గా కొండయ్య ఎంపికయ్యారు. కాగా ఈ గ్రామ పంచాయతీ ప్రతి సారి ఉత్తమ ప్రశాంస పత్రాలను అందుకుంటుంది. 2021లో జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా, 2022లో జిల్లా ఉత్తమ సర్పంచ్ గోపు పర్శరాము, ప్రస్తుతం కొండయ్య ఎంపికపట్ల స్థానికులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. కొండయ్యకు ఉత్తమ అవార్డు పట్ల సర్పంచ్ గోపు పర్శరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యలు అభినందనలు తెలిపారు.

# మహానుభావులు మనకు అందించిన స్వేచ్ఛ ఫలమే రాజ్యాంగం

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



బానిస సంకెళ్ల నుండి విముక్తి పొంది దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారధ్యంలో మహనీయులు రూపొందించిన రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను కల్పించినందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనం అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్‌బాజ్‌పాయి, ఎస్పి సురేష్‌కుమార్, అదనపుఎస్పిలు అచ్చేశ్వర్‌రావు, భీమ్ రావు, ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో త్యాగధనుల కృషి, ప్రాణ త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సంపాదించుకొని, రాజ్యాంగాన్ని రూపొందించుకొని స్వేచ్ఛ, స్వాతంత్రాలను స్మరించుకుంటూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.



రాజ్యాంగంలో పొందుపర్చిన అంశాల ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర ఏర్పాటు తర్వాత కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిదులు, ప్రజల సహకారంతో అధికార యంత్రాంగం జిల్లా అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని చారిత్రాత్మక స్థలాలు, జిల్లా నైసర్గిక స్వరూపంపై రచించిన పాటను పట్టణంలోని సెయింట్ మేరి విద్యార్థులు నృత్యం ద్వారా ప్రదర్శించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు యోగాపై, గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల వ్యవసాయము కుల వృత్తులపై, గిరిజన కళాకారుడు తెలంగాణ గానంపై ఫ్లూట్ ప్రదర్శన ద్వారా అందరినిక ఆకట్టుకున్నారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. తెలంగాణ సంస్కృతి సారధి కళాకారులు ఆపించిన దేశభక్తి గీతాలు అందరిని ఆలరించాయి. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో వెదురుతో తయారు చేసిన కళాకృతులు, వస్తువుల స్టాల్స్‌ను సందర్శించారు. సామాజిక కార్యక్రమాలలో విశిష్ట సేవలందించిన వారితో పాటు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్, డీఎస్పిలు కరుణాకర్, శ్రీనివాస్, జడ్పీటిసిలు నాగేశ్వర్‌రావు, సంతోష్, పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడి కనకరాజు, జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, మండల ప్రజా పరిషత్ సభ్యులు మల్లికార్జున్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, ప్యాక్స్ చైర్మన్ అలిబిన్ అహ్మద్, జిల్లా అధికారులు, ప్రముఖులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## తిర్యానిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి సెడ్మకి రాము, జెడ్పి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము, పశువైద్యశాలలో వైద్యాధికారి రామకృష్ణ, ఎంపిడివో కార్యాలయంలో ఎంపివో జావీద్, తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ అనంతరాజులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మడావి శేఖు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుమలేశ్వర్, పిఎస్‌సిఎస్ కార్యాలయంలో పిఎస్‌సిఎస్ చైర్మెన్ చుంచు శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు, ఆయా రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఆయా పార్టిల మండల అధ్యక్షులు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాగా తాహశీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సాంస్కృతిక పోటీలను నిర్వహించి విజేతలను బహుమతులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మర్సకోల శ్రీదేవి, జెడ్పిటీసి చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, తదితరులు పాల్గోన్నారు.

## తిర్యాని పంచాయితీలో పారిశుద్ధ్య సేవలు భేష్

**-తిర్యాని ఎంపిపి శ్రీదేవి**

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని పంచాయితీలో పారిశుద్ధ్య సేవలు భేషుగ్గా ఉన్నాయని తిర్యాని ఎంపిపి మర్సకోల శ్రీదేవి పేర్కోన్నారు. గరువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తిర్యాని ఎంపిపి శ్రీదేవితో పాటు ప్రజాప్రతినిధులు తిర్యాని పంచాయితీ కారోబర్ తిరుపతితో పాటు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తిర్యాని పంచాయితీలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూరన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటు న్నారన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాగే పనిచేయాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి ఆత్రం చంద్రశేఖర్, తిర్యాని సర్పంచ్ కొర్వేత సింధూజ, పిఎస్‌సిఎస్ చైర్మెన్ చుంచు శ్రీనివాస్, ఉప సర్పంచ్ తోట లచ్చన్న, నాయకులు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, సార రమేష్ గౌడ్, దుర్గం రాజయ్య, బోమ్మగోని శంకర్ గౌడ్, గాయేంగి మల్లేష్, బుర్ర రమేష్ గౌడ్,, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ద్వారకానగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గురువారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి పూజ, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత దంపతులు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరా భ్యాసం చేసి స్కూల్‌బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, కృష్ణ స్వామి, మల్లేష్, కార్తిక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరంతర సేవలకు గుర్తింపు

రెబ్బెన,ప్రభాతవార్త :



రెబ్బెన మండలం ఇంద్రానగర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ శ్రీ మహాంకాళి ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ అనునిత్యం ప్రజలకు ఏదో ఒక రకంగా సేవలు అందిస్తు ప్రతీ ఒక్కరి మనస్సుల్లో తనకుంటు ఒక స్థానాన్ని సంపాదించుకుంటు ఒక వైపు యువతకు ఆదర్శంగా నిలస్తూ మరోవైపు ఆధ్యాత్మీకతను తెలియజేస్తూ దేవర వినోద్ యువసేన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా పాలాధికారి రాహుల్‌రాజ్, అదనపు పాలనాధికారి చాహత్ బాజ్‌పాయి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వాంకిడి,ప్రభాతవార్త :



74వ గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రహిముద్దీన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముండే విమలబాయి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, సబ్ ట్రెజరి కార్యాలయంలో మహేష్, బీఆర్‌ఎస్ కార్యాలయంలో జడ్పీటటిసి డాక్టర్ అజయ్‌కుమార్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ జాబోరె పెంటయ్య, వాంకిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ బండే తుకారాం, అంబేద్కర్, మహాత్మా గాంధీ, భరతమాత చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు ఉప్రి జయరాం, మహోల్కర్ అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు దీపక్ ముండే, వైఎస్సార్ సీపి మండల అధ్యక్షుడు జమాల్పురి సుధాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కౌటాల,ప్రభాతవార్త :



గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వొజ్జల మౌనీష్, జడ్పిఎస్ఎస్‌లో హెచ్‌ఎం మార్త రమేష్, ఎంపిపిఎస్‌లో హెచ్‌ఎంలు లూర్దు రాజు, పశు వైద్యశాలలో పశువైద్యాధికారి శ్రీకాంత్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ స్వరూప, డ్వాక్రా భవనంలో అధ్యక్షులు కమల, పీఏసీఎస్‌లో డీసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, రైతు వేదికలో ఎంఏఓ రాజేష్, ఎంఆర్‌సిలో ఎంఈఓ సోమయ్య, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి బసర్‌కర్ విశ్వనాథ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్, సబ్ స్టేషన్‌లో ఏడీఏ రాజేశ్వర్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ బుద్దే స్వామి, టిజిబిలో ఫీల్డ్ అసిస్టెంట్ మనోహర్, పీహెచ్‌సిలో వైద్యాధికారిణి నవతలతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో హెచ్‌ఎంలు, గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు జెండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుధా కర్‌రెడ్డి, ఏపిఎం వెంకటరమణ ఏపీఓ పూపర్ణిమ, ఉప సర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి శిరీష, మనీష్, కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, బీఆర్‌ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు ఆదే వసంతరావు, నాయకులు డబ్బా బాపు, ఆగయ్య, రవీందర్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

యువత వ్యాయామం చేయడంతో పాటు క్రీడలలో పాల్గొనడం ద్వారా శారీరక దారుడ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడ గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ గ్రామ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ గదవేణి మల్లేష్, స్థానిక సర్పంచ్ ముంజం వినోద్, బీఆర్‌ఎస్ నాయకులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రగతి పథంలో ఆదిలాబాద్ అగ్రగామి

**-మన ఊరు.. మనబడి కింద 237 స్కూళ్ల ఆధునీకరణ**

**- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ సిక్తా పట్నాయక్**






ఆదిలాబాద్, నిర్మల్, బ్యూరో,ప్రభాతవార్త: ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లా ప్రజల సహకారంతోనే సంక్షేమ అభివృద్ధి పథకాల్లో ఆదిలాబాద్ అగ్రగామిగా నిలిచిందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు, గురువారం 74వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు జిల్లా అంతటా సంబరంగా జరిగాయి. ఈసారి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా, జేసీ నటరాజ్, ఎమ్మెల్యే జోగురామన్న జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ట్రైనీ కలెక్టర్ శ్రీజ,జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆదిలాబాద్ జిల్లా అగ్రగామిగా నిలుస్తోందని, ప్రజల సహకారం ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం కారణంగానే రాష్ట్రంలోనే జిల్లాకు ప్రత్యేక గుర్తింపు కలిగిందని కలెక్టర్ అన్నారు. ఈ జిల్లాలో విద్యారంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో 237 పాఠశాలలో మన ఊరు.. మనబడి పథకం కింద మౌలిక వసతులు ఆధునీకరణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 20 మోడల్ స్కూల్‌ల్లో అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కంటి వెలుగు హరితహారం, పల్లె ప్రగతి కార్యక్రమాల్లో ఆదిలాబాద్ ముందు వరుసలో నిలిచిందని ప్రశంసించారు. ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే శాంతిభద్రత విషయంలో జిల్లా మొదటి స్థానంలో ఉండగా, రక్షణ, భద్రత ప్రమాణాల్లో ఆదిలాబాద్‌జిల్లా ఇటీవల 5వ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పేదల సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని, జిల్లాలో 33 సెంటర్లలో కంటి వెలుగు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగు తున్నాయన్నారు. గర్భిణులు, పిల్లలకు పౌష్టి పథకాలతో పాటు కళ్యాణలక్ష్మీ, ఆరోగ్యలక్ష్మీ పథకాలు పేదరిక నిర్మూలన కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఈసందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రమేశ్ రాథోడ్, అదనపు ఎస్పీ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ నరేష్ రాథోడ్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## విద్యుత్ సరఫరా చేయాలని సబ్ స్టేషన్ ఎదుట రైతులు ఆందోళన

నేరడిగొండ, ప్రభాతవార్త:



రైతులు వేసిన పంటలకు సరైన సమయంలో నీళ్ల ఇవ్వలేకపోతున్నామని, పంటలకు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ 24గంటల 3 ఫేస్ కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. విద్యుత్ సరఫరా లేక పోవడంతో నీళ్ల సరఫరా కావడం లేదని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విద్యుత్ ఏఈ నాగేంద్రరావు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు మాకు ఎటువంటి సంబంధం లేదు. పై అధికారులు ఏ విధంగా చెప్పినట్లయితే విధంగానే మేం పని చేస్తున్నామని తెలిపారు. 3ఫేజ్ కరెంట్ వేయాలంటే పై అధికారులు మాకు ఫోన్ ద్వారా లేదా ఎస్ఎంఎస్ చేస్తే రైతులకు కరెంట్ సరఫరా చేస్తామన్నారు. కరెంట్ సరఫరా లేకున్నా బిల్లులు మాత్రం వసూలు చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# సంబరంగా రిపబ్లిక్ వేడుకలు

## పాఠశాలల్లో అలరించిన చిన్నారుల ప్రదర్శనలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ పట్టణంతో పాటు పలు మండల కేంద్రాల్లో ,గ్రామాల్లో 74వ గణతంత్ర వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. గురువారం ఉదయం నుంచి పాఠశాల విద్యార్థుల ప్రభాతబేరి, జాతీయ జెండా ఆవిష్కరణ, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు సంబరంగా జరిగాయి. ఆదిలాబాద్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే జోగురామన్న, బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, శాంతినగర్‌లోని సి. రాంచంద్రారెడ్డి నివాసంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్‌ఖాన్, ఎన్టీఆర్ చౌక్‌లో జిల్లా అధ్యక్షులు అల్లూరి రాజారెడ్డి, సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగుర వేశారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రద ర్శనలు, విన్యాసాలు పలువురిని విశేషకంగా ఆకట్టుకున్నాయి. రిపబ్లిక్ డే వేడుకలు సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు ప్రదానం చేశారు. సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్మరిస్తూ నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ కార్యాల యంలో కమిషనర్ శైలజ, టీయూ డబ్ల్యూజే జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు బేత రమేశ్ జాతీయ జెండాను ఎగుర వేశారు. పద్మశాలీ సంఘ కార్యాలయంలో తాలుకా అధ్యక్షులు బొమ్మకంటి రమేశ్, కొండాబాపూజీ చౌక్‌లో జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ జాతీయ జెండాను ఎగుర వేశారు.

## మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా

జైనథ్, ప్రభాతవార్త:



74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ అరుంధతి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్, సర్పంచ్ దుమాల దేవన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రాఘువేందర్, మండల పంచాయతీ అధికారి వెంకట్‌రాజు, మండల వ్యవసాయాధికారి వివేక్ పాల్గొన్నారు.

**మాల సంఘం ఆధ్వర్యంలో...**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మాల సంఘం మండల అధ్యక్షుడు డి. సంజీవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుమాల దేవన్న, ఎస్సై పెర్సిస్ బిట్ల, హై స్కూల్ హెడ్‌మాస్టర్ మద్ది లక్ష్మణ్, ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, ఎంపీటీసీ సుదర్శన్, దేవాదాయ చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ జనరల్ సెక్రటరీ పి. గణేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లూరి అశోక్‌రెడ్డి, గ్రామ మాల సంఘం అధ్యక్షుడు కారం కార్తీక్ పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...**

74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ రాఘవేంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు మార్శెట్టి గోవర్ధన్, జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, జైనథ్ మండల రైతు బంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్,సర్పంచ్ దుమాల దేవన్న, మండల పంచాయతీ అధికారి వెంకట్‌రాజు, మండల వ్యవసాయాధికారి వివేక్,డిప్యూటీ తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఎస్సైభరత్ సుమన్‌కు ప్రశంస పత్రం అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త:




ఉట్నూర్ ఎస్సై భరత్‌సుమన్‌కు ప్రశంస పత్రం లభించింది. ఈ సందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలో శాంతిభద్రతల దృష్ట్యా మంచి సేవలు అందిస్తున్న ఎస్సై భరత్ సుమన్‌కు గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఎస్సై ప్రశంస పత్రం అందుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నేరడిగొండ, ప్రభాతవార్త:

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని మహారాజుల కాలనీలో అంబేద్కర్ భవన్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గాజుల గంగయ్య, ఆడెల్లు, శంకర్, గంగారం, బీఎస్పీ సభ్యులు గాజుల శ్రీకాంత్, జకీర్, సోను, గాజుల సతీష్, బండి శంకర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యపై కలెక్టర్ వినతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు కేటాయించాలని కోరుతూ గురువారం టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. గత 10 సంవత్సరాలుగా నివాస స్థలాల కోసం పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు బేత రమేశ్ ఈసందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే జోగురామన్న సైతం సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ప్రభుత్వ భూములను పరిశీలించి సమస్యలకు పరిష్కారం కల్పిస్తామన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతిపాదనలో ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. విషయంలో న్యాయం చేసిన కలెక్టర్ నివాస స్థలాల విషయంలోనూ వెంటనే చర్చించి పరిష్కారం చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రఘు, సుభాష్, సుధాకర్, సంతోష్ పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి సమానత్వ హక్కు కల్పించిన మహోన్నత గ్రంథం "రాజ్యాంగం"

**-జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి**

కలెక్టరేట్, ప్రభాతవార్త:



స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత డా॥బి.ఆర్.అంబేద్కర్ సారథ్యంలో మహనీయులు రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశంలోని ప్రతి ఒక్కరికి సమానత్వ హక్కు కల్పించడంతో పాటు ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకికవాదం, స్వేచ్ఛా సౌభ్రాతృత్వాన్ని ప్రజలకు అందించిందని జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, బి. రాహుల్, డి.సి.పి. అఖిల్ మహాజన్, మంచిర్యాల నియోజక వర్గ శాసనసభ్యులు నడపెల్లి దివాకర్ రావుతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ, డా॥బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్ల నుండి విముక్తి పొంది, దేశానికి స్వాతంత్రం సిద్ధించిన మహనీయులతో రూపొందిచుకున్న రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను కల్పించిందని, స్వాతంత్ర పోరాటంలో ఎందరో త్యాగధనుల ప్రాణ త్యాగాల ఫలితంగా స్వాతంత్రం సంపాదించుకొని, రాజ్యాంగాన్ని రూపొం దించుకొని స్వేచ్ఛ స్వాతంత్రాలను అనుభవి స్తున్నామని అన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, లింగ భేధాలు లేకుండా సమాన హక్కు కల్పించడం జరిగిందని, ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంతో పాటు తమ విధులను, బాధ్యతలను నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. స్వాతంత్ర పోరాట యోధులు, మహనీయుల ఆశయాలను పాటిస్తూ సన్మార్గంలో నడవాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన దేశభక్తి గీతాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, అన్ని శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి**

**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త:



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శ్రీరాంపూర్ ఏరియాలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజివ రెడ్డి జియం కార్యాలయం, ప్రగతి మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా, రాజకీయ పండితులు నిపుణులతో విస్తృతంగా చర్చించి భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, సింగరేణి సంస్థ భారతదేశానికే తలమానికమని అన్నారు.శ్రీరాంపూర్ ఏరియాలోని ఉత్తమ ఉద్యోగులను జిఎం ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పలు పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణి పాఠశాల, సింగరేణి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రగతి స్టేడియంలో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక పోటీల విజేతలకు జిఎం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, ఎస్వోటు జిఎం త్యాగరాజు, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదీర్, ప్రాజెక్టు ఆఫీసర్లు ఎం.శ్రీనివాస్, వి.పురుషోత్తమ రెడ్డి, ఏజెంట్లు గోపాల్ సింగ్, ఏవీ రెడ్డి, డిజియంలు గోవిందరాజు, అరవింద రావు, శివ రావు, చిరంజీవి, చంద్రశేఖర్ రెడ్డి, డివి రావు, వివిధ విభాగాల అధికారులు, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు, పిట్ సెక్రటరీలు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో గణతంత్ర వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:

సీపీఐ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ జాతీయ జజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు కావున భారత రాజ్యాంగ పరిరక్షణ అనే నినాదంతో అంబేద్కర్ చిత్రపటాన్ని, జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు సంపత్, వెంకటస్వామి, వనం సత్యనారాయణ, సాంబయ్య, పౌలు, నాయకులు దేవాదాస్, రాయలింగు, రమేష్, సత్తి, డిహెచ్‌పిఎస్ నాయకులు మోతే రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త:



మంచిర్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం 74వ గణతత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బోర్లకుంట వెంకటేష్‌నేత. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, గాజుల ముకేశ్ గౌడ్, ప్రజాప్రతినిధులు, పట్టణ కౌన్సిర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



రామకృష్ణాపూర్ పట్టణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో, మున్సిపల్ కార్యాలయంలో, వివిధ పార్టీ కార్యాలయలలో, కుల సంఘాలు, వర్తక సంఘాలు, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్స వాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటామని, 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి 1935 బదులు భారత రాజ్యంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవంగా భారత రాజ్యంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారని అన్నారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పిల్లలు, పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త:

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తా యందు ఆర్యవైశ్య సంఘం, వాసవి ఆర్యవైశ్య యోజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి, జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను అందరికి తెలియజేస్తూ మిఠాయిలు పంచుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కమిటీ మెంబర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

హాజీపూర్, ప్రభాతవార్త:



భారతదేశ ప్రజలకు అత్యుత్తమ రాజ్యాంగం అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌దేనని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాధవరపు జీవన్ రావు అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హాజీపూర్ మండల కేంద్రంలో జాతీయ జెండాను మొగిలి శ్రీనివాస్ ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలాపించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మాధవరపు జీవన్ రావు, యూత్ అధ్యక్షులు దొమ్మటి బాపు మాట్లాడుతూ ఆనాటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రి కేసిఆర్ భారత రాజ్యాంగాన్ని అనుసరించి మహాత్మా గాంధీ మార్గంలో శాంతియుతంగా ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని అన్నారు. కేవలం రెండు సంవత్సరాల 11నెలలోనే రాజ్యాంగాన్ని రచించి దేశప్రజలకు అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రజలందరూ నేడు ఇలా ఉన్నారని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు కొటే సత్తయ్య, మల్రాజ్ రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, ఎంపీటీసీ సొగాల సుజాత-కిష్టయ్య, సర్పంచ్ కొట్టే మహేందర్, జెడ్పీ కోఆప్షన్ నయీం పాషా, ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మాధవరపు జితేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమిని పురస్కరించుకొని వివిధ పాఠశాలల్లో అక్షరాభ్యాస కార్యక్రమం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకోని లక్షెట్టిపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలల్లో అక్షరాభ్యాస కార్యక్రమంను వేద పండితులచే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు పెంటయ్య, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ చిందం చంద్రశేఖర్, రిజిస్టర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ సంతపురి కిషోర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తవక్కల్ విద్యా సంస్థలలో ఘనంగా వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవం, వసంత పంచమి సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని తవక్కల్ విద్యాసంస్థలు అన్నింటిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ పాల్గొని భారత రాజ్యాంగం, గణతంత్ర దినోత్సవం యొక్క గొప్పతనం గురించి వివరించడం జరిగింది. వసంత పంచమి సందర్భంగా తవక్కల్ విద్యా సంస్థలు అన్నింటిలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా అక్షరాభ్యాసం చేసుకుంటున్న చిన్నారులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం రోజు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ప్రధానో పాధ్యాయులు ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

**బీజేపీ ఆధ్వర్యంలో...**



భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బీజేపీ నాయకులు గురువారం రోజు బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీరామోజు నరేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఈరోజు అమలులోకి రావడం ఎంతో గర్వ కారణమన్నారు. బీజేపీ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసు కెళ్తుందన్నారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, జిల్లా కార్యదర్శులు గాదె విలాస్, శ్రావణ్‌రెడ్డి, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, సీనియర్ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అంజుకుమార్‌రెడ్డి, ఆడెపు సుధాకర్, మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, బిజెవైఎం నాయకులు కొండాజి శ్రావణ్, నాయకులు అయ్యన్నగారి రాజేంధర్, ఆప్క గజేంధర్ యాదవ్, పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

**కలెక్టర్ కార్యాలయంలో...**

కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలను కలెక్టర్ గుర్తుచేశారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో...**



నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఎగురవేశారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు.

**ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో...**

ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వరయంలో జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్ జాతీయ జెండాను ఎగురవేసి 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, జనవరి 26, 1950లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం వేరువేరు

**- డిఎస్పీ స్టేట్ సెక్రటరీ ప్రేమ్ మహారాజ్**

నిర్మల్, ప్రభాతవార్త :



గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం వేరు వేరు అని డిఎస్పీ స్టేట్ సెక్రటరీ ప్రేమ్ మహారాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో దళిత్ శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాలకులు, అధికారులు సైతం గణతంత్ర దినోత్సవం రోజున స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని, భారత రాజ్యాంగం అమలైన సందర్భంగా జాతీయ జెండా ముందు అది రాసిన డాక్టర్ అంబేద్కర్, భారత రాజ్యాంగం ఉంచాలని సూచించారు. డిఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో గత ఐదేళ్ల నుంచి ప్రజల్లో భారత రాజ్యాంగం విలువలు చెబుతూ ప్రతీ ఏడు జిల్లా కేంద్రాల్లో రాజ్యాంగ రథయాత్రలను చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగ విలువలను భావితరాలకు తెలుపాలని అన్నారు. మంజులాపూర్ అంబేద్కర్ విగ్రహం నుంచి మంచిర్యాల చౌరస్తా మీదుగా ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ రథయాత్ర నిర్వహించి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రవీంధర్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్, రాజన్న మహారాజ్, ముత్యం మహారాజ్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కెరమెరి,ప్రభాతవార్త :
మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాయన్న, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడిఓ సత్యనారాయణ గౌడ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంకన్న, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ గోపికాంత్, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆడె ప్రకాష్, వివిధ కార్యాలయాల్లో ఆయాశాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యం, కళాత్మక కార్యక్రమం నిర్వహించారు.

## గణతంత్రం రోజున విద్యార్థినికి అభినందనలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



74వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని స్థానిక దీక్ష జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట్‌రెడ్డి ఘనంగా పతాకావిష్కరణ గావించారు. అనంతరం తన ప్రసంగంతో విద్యార్థులను ఆకట్టుకున్నారు.వసంత పంచమి సందర్భంగా దీక్ష కాలేజ్‌లో ప్రథమ సంవత్సరం విద్యార్థిని కావ్య తన స్వహస్తాలతో సరస్వతీమాత చిత్రపటాన్ని గీసి ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డికి బహుకరించడం జరిగింది. చిరంజీవి కావ్య గీసిన చిత్రపటాన్ని చూసి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఉత్తమ వైద్యునిగా కలెక్టర్‌చే అవార్డు అందుకుంటున్న డా.అవినాష్ కుమార్

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ అన్నివేళలా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అవినాష్ కుమార్‌కు ఉత్తమ వైద్యునిగా ఎన్నికకావడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, జిల్లా పరిషత్ చైర్మెన్ నుంచి డాక్టర్ అవినాష్ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈ సందర్భగా డా.అవినాష్ మాట్లాడుతూ వృత్తిపరంగా గుర్తింపు ఇచ్చిన యాజమాన్యానికి , నాకు సహాయ సహకారాలు అందిదంచిన నా సహచరులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మనం మన వృత్తిలో ఎప్పుడూ నిమగ్నమై ఉంటే గుర్తింపు ఖచ్చితంగా వస్తుందని తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మందమర్రి, ప్రభాతవార్త:
మందమర్రి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చెన్నూరు నియోజకవర్గ అభ్యర్థి సంజయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## కొమురంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరిటికల్ గ్రామంలో కొమురంభీం విగ్రహాన్ని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి గురువారం రోజు ఆవిష్కరించారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురంభీం అని ఆయన కొనియాడారు. మామడ మండలం కొరిటికల్ గ్రామంలో ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొమురంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజుల్లో పాలకులు ఆ మహనీయుల ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొమురంభీం వారసులుగా ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ముత్యంరెడ్డి జడ్పిటిసి సోనియా సంతోష్, ఎంపిటిసి నవీన్, కొరిటికల్ సర్పంచ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో హాత్ సే హాత్ జోడోయాత్ర ప్రారంభం

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో హాత్ సే హాత్ జోడోయాత్రకు ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి గురువారం హాజరై మాట్లాడారు. దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను, చరిత్రను మర్చిపోకూడదని కార్యకర్తలకు సూచించారు. రెండు నెలలపాటు జరుగనున్న ఈ కార్యక్రమం భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ సందేశం, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. నిర్మల్ పట్టణం, మామడ మండలం కొరిటికల్ గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ముత్యంరెడ్డి, జిల్లా పట్టణ, మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం అందజేత

ముధోల్, ప్రభాతవార్త :
ముధోల్ మండలంలోని పలు శాఖల అధికారులు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, అదనపు కలెక్టర్ హేమంత్‌బోర్కడే, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు. ముధోల్ సిడిపివో, మండల విద్యాధికారి జి.మైసాజి, మండల వ్యవసాయ అధికారి భాస్కర్ నాయక్, పిఏసిఎస్ సీఈవో సాయరెడ్డి, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ అడ్ల సత్యనారాయణ, ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం అందుకున్న వారిలో ఉన్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులను ప్రజాప్రతినిధులు, అధి కారులు, సిబ్బంది అభినందించారు.

# సమీకృత కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**- జిల్లాలో విజయవంతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో విజయవంతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్, డిసిపి రూపేష్‌లతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లాలో జరుగుతున్న, జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్లుప్తంగా తన సందేహం ద్వారా తెలిపారు. అలాగే వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి, ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి మహాత్మ జ్యోతి బా పూలే పాఠశాల విద్యార్థినులు దిహే ఇండియా పాటపై చేసిన ప్రదర్శనకు మొదటి బహుమతి, పెద్దపల్లి ట్రినిటి పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్యప్రదర్శనకు రెండవ బహుమతికి ఎంపకయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్, ముఖ్య అతిథులు మెడల్స్, మోమెంటోలను అందించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులైన తానిపర్తి కాంతా రావు, ఎర్రబెల్లి రంగారావులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. జిల్లా చైతన్య సమాఖ్య జ్యోతి మమిళా సంఘానికి బ్యాంక్ లింకేజీ కింద 26కోట్ల 49లక్షల 50వేల చెక్కును కలెక్టర్ అందించారు. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన 164 మ ంద ఇఉద్యోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, డిఆర్‌డిఎ, మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట మాధవ రావు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.








**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు**

**- అందరి భాగస్వామ్యంతోనే జిల్లా అభివృద్ధి - జగిత్యాల జిల్లా కలెకర్ట్ జి.రవి**

## జగిత్యాలలో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు.74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సముదాయం (ఐడివోసి)లో గురువారం ఘనంగా నిర్వహించారు.ఐడివోసిలో జిల్లా కలెక్టర్ జి.రవి జాతీయ పతాకమును ఆవిష్కరించారు.జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ నిధులతో చెరువులు,కుంటలు,రోడ్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మి,పింఛన్లు అందజేయడంతో పాటు ప్రసూతి అయిన వారికి కేసిఆర్ కిట్లు అందిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే జిల్లాలో నూతనంగా మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు నూతనంగా కలెక్టర్ కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.అంతే కాకుండా జిల్లాలో నూతనంగా ఫించన్లు అందజేయడంతో పాటు 18 సంవత్సరాల నిండిన యువతి,యువకులకు ఓటర్ నమోదు చేయడం జరిగిందన్నారు.అలాగే గ్రామ పంచాయతీలలో రైతు వేదికలు, స్మశానవాటికలు, రోడ్లు, డ్రైనేజీలు, ప్రకృతి వనాలు, నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు ప్రజలు పాలు పంచు కుంటున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను బహుకరించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ తమ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా కలెక్టర్ జి.రవి, జిల్లా ఎస్పీ సింధూశర్మ, జిల్లా జడ్జి వీరయ్య, అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్, జాయింట్ కలెక్టర్ బిఎస్ లత, డిసిఎమ్ఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి బాదినేని రాజేందర్, ఎంపిపిలు స్వర్ణలత, రాజమణి, గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి ఉప్పొంగేలా పోలీస్ కబాత్ విద్యార్థులు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.







## వార్త యూనిట్ ఆఫీస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కరీంనగర్, ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కరీంనగర్ యూనిట్ ఆఫీస్ అల్గునూర్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా ప్రతినిధి కురుకుంట్ల అజయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అజయ్‌కుమార్ మాట్లాడుతూ 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటికి, 1950 జనవరి 26వరకు సొంతంగా రాజ్యాంగం అమలులోకి రాలేదన్నారు. రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యం నుంచి భారతదేశం విముక్తి పొంది సొంత రాజ్యాంగాన్ని రూపొందించుకొని 1950 జనవరి 26వ తేదీ నుంచి భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. అందుకోసమే ప్రతి యేటా జనవరి 26వ తేదీన భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం రాజ్యాంగ నిర్మాణంలో భాగంగా ఒక కమిటీ ఏర్పాటు అయిందన్నారు. ఈ కమిటీలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, బిఆర్ అంబేద్కర్, బీఎన్‌రావ్‌తో పాటు మరికొందరు సభ్యుల కలిసి నవంబర్ 26, 1949లో రాజ్యాంగం రూపొందించగా, 1950 జనవరి 26వ తేదీ నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ వేడుకల్లో రిపోర్టర్ బత్తిని దిలీప్‌కుమార్, వార్త యూనిట్ ఎడిషన్ సిబ్బంది వెంకటేష్, శేఖర్, రవీందర్, రమేష్, వేణు, అంజన్, కుమార్, భాను, సరోజనలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పని చేయండి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం కో ఆర్డినేటర్‌గా దొమ్మటి వాసును, రామగుండం నియోజక వర్గ బిఆర్‌ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా బెంద్రం రాజిరెడ్డిని ఎమ్మెల్యే నియమించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## ప్రశంసా పత్రం అందుకున్న షీ టీం బృందం సభ్యుడు

**పెద్దపల్లి జిల్లా బ్యూర్లో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ అడ్మిన్ డిసిపి అఖిల్ మహాజన్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా షీ టీం బృందం సభ్యునిగా పని చేస్తున్న ఎఎస్ఐ మల్లారెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. షీటీంలో ఆయన చేస్తున్న సేవలకు గాను ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు ఆయనను అభినందించారు.

